Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 182 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 09 జనవరి 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## శాటిలైట్ ద్వారా టోల్ రుసుము వసూలు



2లో..

## అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు

హైకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు



2లో..

## టెలీమెట్రీల ఏర్పాటులో నిర్లక్ష్యం

నిధులు దారిమళ్లినా ప్రభుత్వం చోద్యం

కెఆర్ఎంబి తీరుపై మండిపడ్డ హరీష్ రావు

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన ఐఖీఓః.. రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రీల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ





**లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ**

**పర్యాటక రంగం గేమ్ చేంజర్ కానుంది**

**కేబినేట్ సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి**

**మంత్రుల తీరుపై మరోమారు అసహనం**

అమరావతి: జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని సిఎం చంద్రబాబు తెలిపారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్నారు. జల రవాణా మెరుగుపర్చుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించింది. క్యాబినేట్‌లో అజెండా అంశాలు ముగిశాక,రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు అన్ని తీర ప్రాంత జిల్లాలో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి. జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది. యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 నుంచి రూ. 4.90కి తగ్గించాం. ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి. చీరాలలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించాలి. సూర్యలంకలో కొత్తగా 3 హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్. పర్యాటక రంగంలో అన్ని అవకా శాలను అందిపుచ్చుకోవాలి. బార్లకు, లిక్కర్ షాపులకు తేడా లేకుండా ఏఈఆర్‌టీ ఛార్జీలు సమం చేయాలని చంద్రబాబు అన్నారు. 'సముద్రంలో కలిసే జలాలు తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా. నీరు ఊరికే సముద్రం పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదు. నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లొచ్చు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలి. అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్నాం. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని సీఎం వివరించారు. కేబినెట్ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రుల పనితీరు, పార్టీ వ్యవహారాల నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీ తర్వాత పార్టీ కార్యాలయానికి తరచూ తానే రావాల్సి

వస్తోందని, అయినా ప్రజల నుంచి వచ్చే వినతులు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. నెలకు రెండు నుంచి మూడు సార్లు నేనే పార్టీ ఆఫీస్‌కు రావాల్సి వస్తోంది. అయినా వినతులు మాత్రం తగ్గడం లేదన్న సీఎం చంద్రబాబు.. ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత చొరవ చూపాలని సూచించారు. పార్టీ కోసం ఐదేళ్ల పాటు కష్టపడ్డ కార్యకర్తల పేర్ల జాబితాను అందించమని పలుమార్లు కోరినా.. ఇప్పటికీ జిల్లాల నుంచి పూర్తి వివరాలు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు.. ఎన్నిసార్లు అడిగినా.. పార్టీ కోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డ వారి పేర్లు ఇవ్వడం లేదు. ఈ నిర్లక్ష్యం సరైన పద్ధతి కాదు అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. పార్టీ నిర్మాణం, పార్లమెంటు స్థాయి కమిటీల ఏర్పాటులోనూ మంత్రుల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందలేదని పేర్కొన్న చంద్రబాబు.. పార్లమెంటు స్థాయిలో కమిటీలు కూడా నేనే పూర్తి చేశాను. దీన్ని బట్టి ఆయా జిల్లాల మంత్రుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ప్రజా సమస్యలు, పార్టీ వ్యవహారాలు, కమిటీల ఏర్పాట్లలోనూ తానే ముందుండి పూర్తి చేయాల్సి రావడం చూస్తుంటే.. జిల్లా అధ్యక్షులు, జిల్లా మంత్రుల పనితీరు ఎలా ఉందో ప్రజలు, పార్టీ శ్రేణులు అంచనా వేసుకోవచ్చు అన్నారు సీఎం చంద్రబాబు.. మంత్రులు పార్టీ, ప్రజా సమస్యలపై సమానంగా దృష్టి పెట్టాలని ఆయన స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. పార్టీ శ్రేణుల వినతులు, కార్యకర్తల గుర్తింపు, ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, పార్టీ కోసం పని చేసిన వారికి న్యాయం చేయాలనే బాధ్యతను గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు హితవు పలికారు.



2లో..

## ఉపాధి పేరు మార్పుపై ఆందోళనలు

ఎఐసిసి పిలుపు మేరకు రాష్ట్రంలో నిరసనలు

కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



2లో..

## నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు

రాజధానికి రాజ్యాంగంలో నిర్వచనం లేదు

సిఎం, మంత్రులు ఎక్కడుంటే అదే రాజధాని

రివర్ బేసిన్‌లో భవనాలు ఎలా నిర్మిస్తారు

కనీస సౌకర్యాలు లేని చోట రాజధానిపై హడావిడి

అమరావతిపై మరోమారు జగన్ సంచలన వ్యాఖ్యలు

# నిరుద్యోగులపై దమనకాండ దారుణం

ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల దాష్టీకం

జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిన రేవంత్

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్: నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రేవంత్ సర్కారు సాగిస్తున్న దమన కాండపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్, నేడు అశోక్ నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై పోలీసులు క్రూరంగా విరుచుకుపడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు అశోక్ నగర్ లైబ్రరీ చుట్టూ చక్కర్లు కొట్టి పొర్లుదండాలు పెట్టి నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్నారు. వారి ఉద్యోగ కాంక్షను ఆసరా చేసుకొని, వారిని కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చుకొని ఇంటింటికి తిప్పి ప్రచారానికి వాడుకుని.. అధికార పీఠం ఎక్కగానే అదే నిరుద్యోగ గొంతులపై ఉక్కు పాదం మోపి తొక్కుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. ఇవాళ తెలంగాణలో నిరంకుశత్వం రాజ్యమేలుతున్నది. పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ



దాటినాక బోడ మల్లన్న అన్నట్లు ఇప్పుడు నిరుద్యోగులకు లాఠీ చార్జీలు, అరెస్టులు, సంకెళ్లను బహుమతిగా ఇస్తున్నారని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని మండిపడ్డారు. రెండేళ్లలో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నవు..నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నవు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు

గ్రంథాలయాల్లో పోలీసులు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఈ రోజు గాయపడిన ప్రతి నిరుద్యోగికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి తీరాలి. దాడికి బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. నిర్బంధాలను ఆపి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగులను లాకప్ హింసకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అరెస్టు చేసిన నిరుద్యోగ సోదరులను భేషరతుగా తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్ళండి



**సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి**

**బాధ్యులైన అధికారుపై శాఖాపరమైన చర్యలు**

**ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశం**

అమరావతి: పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది. అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడించింది. ఇక మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా

చార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడికి సమర్పించిన కానుకల లెక్కింపు విధానం మెరుగు పరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన ఏపీ హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది.

# అమరావతిపై జగన్ అసత్య ప్రచారాలు

అమరావతి: జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. అమరావతిపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతిపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి నారాయణ ఖండించారు.

నదీ గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారు. అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలని సూచించారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం



చేసుకుని స్పందించాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పన్నారు. రివర్‌బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలుసుకోవాలి. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదుని మంత్రి హితవు పలికారు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోందన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాగే వ్యవహరిస్తే.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడితే జగన్‌కు ప్రస్తుతం ఉన్న 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయని హెచ్చరించారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు!

**ఏవో మల్లేష్ కుమార్**

**ఉత్తేజిత న్యూస్ జనవరి 08 సి.బెళగల్**



మండల కేంద్రంలోని శివ సాయి ఫర్టిలైజర్స్ దుకాణాన్ని ,మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఏమో మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ఎరువు మందుల శాంపిల్ పరీక్ష నమూనాలను తీసుకొని,ఈ నమూనాలను విశాఖపట్నం మరియు తిరుపతి ల్యాబ్ లకు పంపుతున్నట్లుతెలియజేశారు. డీలర్లు ఎరువు పురుగు మందులు అధిక ధరల అమ్మినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని,,అదేవిధంగా రైతులకు తప్పకుండా రసీదు బిల్లులు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం

**ఎమ్మిగనూరు శిల్పా ఎస్టేట్ కాలనీలోని ఏరియా ఆసుపత్రిలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఉ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో గౌరవ ఎమ్మెల్యే, పీఏసీ సభ్యులు డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరంలో రెండో రోజు కూడా నిర్వహించారు.**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జనవరి 8ఈ రెండో రోజున ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరము మండలాలకు చెందిన మొత్తం 197 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 9 మందిని క్యాన్సర్ అనుమానంతో రిఫర్ చేశారు.రెండు రోజుల వైద్య శిబిరంలో మొత్తంగా 400 మందికి వైద్య సేవలు అందించబడగా, 17 మందిని క్యాన్సర్ నిర్ధారణ కోసం ప్రత్యేక చికిత్సలకు రిఫర్ చేయడం జరిగింది.ప్రజల ఆరోగ్యం అత్యంత విలువైనదని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను తొలిదశలోనే గుర్తిస్తే పూర్తి స్థాయిలో చికిత్స సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలు సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మిస్టర్ లక్ష్మణ్ (మేనేజర్), డా. రేణుక, డా. మాన్విత, డా. జ్యోతి, డా. హరీష్, డా. అబ్దుల్, డా. సౌమ్య, వైద్య సిబ్బంది,-ావీజ చైర్మన్, పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో వేడుకగా 129వ స్నాతకోత్సవం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, జనవరి 08.**

తిరుమలలోని ధర్మగిరిలో 141 ఏళ్ల చరిత్ర కలిగిన వేద విజ్ఞాన పీఠం 129వ స్నాతకోత్సవం గురువారం వేడుకగా జరిగింది.ఈ సందర్భంగా వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ శ్రీ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని మాట్లాడుతూ వేద విజ్ఞాన పీఠంలోని 146 విద్యార్థులను వేద, ఆగమ, స్మార్త పండితులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పట్టాలు పొందిన స్నాతకులు విద్యార్థిగా నేర్చుకున్న జ్ఞానంతో గురువుగా మారిన తర్వాత మంచి విద్యార్థులను తయారు చేయాలని ఆకాంక్షించారు. దేనికైనా అంతం ఉంటుంది కానీ విద్యకు అంతం ఉండదని తెలియజేశారు.అనంతరం వేద విద్య పూర్తి చేసుకున్న 146 మంది స్నాతకులకు పట్టాలతో పాటు శ్రీవారి వెండి డాలర్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో పండితులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రథసప్తమి ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష

**జనవరి 24 నుండి 26 వరకు ౹ూణ టోకెన్లు రద్దు**

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి,**



తిరుమలలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి గృహంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.టీటీడీ జేఈవో శ్రీ వీరఅబశ్రీశ్రీబ్రఅబశ్రీశ్రీహ్మం, సీవీఎస్వో శ్రీ మురఅబశ్రీశ్రీళీకృష్ణఅబశ్రీశ్రీ, తిరుమల అదనపు ఎస్పీ శ్రీ రామకృష్ణలతో కలిసి రథ సప్తమి రోజున భద్రత, భఅబశ్రీశ్రీక్తుల రఅబశ్రీశ్రీద్దీ నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనాలను అన్ని విభాగాల సమన్వయంతో విజయవంతం చేశారని, అధికారులందరూ అదే స్ఫూర్తితో రథ సప్తమి పర్వదినాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. టీటీడీ అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసులతో సమన్వయం చేసుకుని ముందస్తుగా భఅబశ్రీశ్రీక్తులఅబశ్రీశ్రీ రద్దీని అంచనా వేసుకుని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని అదనపు ఈవో సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ , అత్యవసర టీమ్స్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.సమగ్ర బందోబస్తు పై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ఘాట్ రోడ్డు వాహనాల కదలికను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో వాహఅబశ్రీశ్రీనాలఅబశ్రీశ్రీను తరలించేలిం చేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.ఇంజినీరింగ్, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, శ్రీవారి సేవకులు, వైద్య బృందాలు, ఎల్ ఈ డీ స్క్రీన్లు, పుష్పాలంకరణ, సాంస్కృతిక కళా బృందాలు, ఎస్వీబీసీ మరియు సోషియల్ మీడియాలో ప్రచారం ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సఅబశ్రీశ్రీమావేశంలో టీటీడీ ఉన్నఅబశ్రీశ్రీతాధికారులు, విజిలెన్స్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**వాహనసేవల వివరాలు :**

తెల్లవారుజామునఅబశ్రీశ్రీ 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదఅబశ్రీశ్రీయం ఉదఅబశ్రీశ్రీయం ఉ సూర్యప్రభ వాహనం. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ఉ చిన్నశేష వాహనం.- ఉదయం 11 నుంచి మఅబశ్రీశ్రీధ్యాహ్నం 12 గంటల వరకు ఉ గరుడ వాహనం. మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు ఉ హనుమంత వాహనం. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు ఉ చక్రస్నానం. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఉ కల్పవృక్ష వాహనం. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఉ సర్వభూపాల వాహనం. రాత్రి 8 నుంచి 9 గంటల వరకు ఉ చంద్రప్రభ వాహనం.- కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు. ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాల రద్దు. తిరుపతిలో 24 నుండి 26వ తేది వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ రద్దు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, బ్రేక్ దర్శనాలకు సంబంధించి జఅబశ్రీశ్రీనఅబశ్రీ- శ్రీవఅబశ్రీశ్రీరి 24నఅబశ్రీశ్రీ ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

# భారత్‌పై పేలనున్న మరో బాంబ్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం

సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్లు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం-బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్-బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది.

# సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పైపులైన్ లీక్...!

**- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో జోము పట్టిన పొలాలు**

**- ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం**

**- రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి**







నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జనవరి 8 - మల్యాల గ్రామంలో పంప్ హౌస్ నుంచి సమ్మర్ స్టోరేజ్‌కు వెళ్లే నీటి పైపులైన్ లీక్ కావడంతో కేసి ఆయకట్టు పరిధిలోని రైతులు సాగు చేసిన ఆరుతడి పంటలు నీళ్లు ఎక్కువై జోములు పడుతున్నాయి. పైపులైన్ నుంచి భారీగా నీరు వృథగా పోతున్నా సంబంధిత కాంట్రాక్టర్‌తో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కుమ్మక్కై పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రెండేళ్లుగా పైపులైన్ లీక్ సమస్య కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో 20 నుంచి 50 ఎకరాల వరకు సాగు చేసిన పంటలు పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి నెలకొందని రైతులు తెలిపారు. సాగుకు పెట్టిన పెట్టుబడులు తిరిగి రావడం కష్టమై అప్పుల ఊబిలో కూరుకుపోయామని వాపోయారు.తక్షణమే పైపులైన్ మరమ్మతులు చేపట్టి పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని, న్యాయం జరగకపోతే తీవ్ర నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని రైతులు హెచ్చరిస్తున్నారు.

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి !

ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్ధతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్ధతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001-2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి.

## టిడిపి నుండి వైఎస్సార్సీపీలో చేరినట్టు ప్రచారం

ఉత్తేజిత న్యూస్ :- కర్నూలు




జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం పరిధిలోని గంజహళ్లి గ్రామంలో నిన్నటి రోజున వైఎస్ఆర్సిపి లో పార్టీలో టిడిపి వాళ్ళు చేరినట్టు చెప్పిన వైఎస్ఆర్సిపి నాయకులకు గంజహళ్లి గ్రామ టిడిపి అధ్యక్షులు తలారి శ్రీనివాసులు స్పందించారు టిడిపి నుండి వైఎస్సార్సీపీలో చేరినట్టు ప్రచారం చేసిన వైఎస్ఆర్సిపి నాయకులకు కౌంటర్ ఇచ్చారు మీరు వైయస్సార్సీపీలో చేర్పించుకున్న వారు వైయస్సార్సీపీలో ఉన్న వారే అని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైఎస్సార్సీపిలో రెండు వర్గాలుగా మిరే కొట్టుకుంటున్నారని చెన్నకేశవరెడ్డి బుట్టా రేణుక వర్గాలుగా ఉన్నటువంటి వారిని ఇక్కడ నుండి అక్కడికి అక్కడి నుండి ఇక్కడికి మారుస్తూ టిడిపి నుంచి వచ్చిన వారై అని చెప్పుకుంటూ వైఎస్ఆర్సిపి నాయకులు రోజులు గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. టిడిపిలో ఉండేవారు వైసీపీలో చేరినారు అని చెప్పుకునే మీరు వారికీ టిడిపిలో అసలు సభ్యత్వమే లేదని ఏనాడు కూడా వాళ్ళు టిడిపి కండువా వేసుకోలేదని తెలిపారు ఇకనైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గంజహళ్లి గ్రామ టిడిపి మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు బందే నవాజ్ పురుషోత్తమ నాయుడు సుధాకర్ నాయుడు ప్రహ్లాద షాషావలి బడిశావ్, నిలకంఠ శివుడు కాజా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉరుకుందులో పుణ్యక్షత్రం స్వాతి నక్షత్రం సుదర్శన హెూమం

కౌతాళం ఉత్తేజిత న్యూస్:- కర్నూలు జిల్లా కౌతాళం మండలం పరిధిలో



శ్రీ లక్ష్మ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం లో ఉరుకుంద భక్తులకు ముఖ్య విన్నపం తేదీ 12.1.2026 సోమవారం స్వాతి నక్షత్రం సందర్భంగా సుదర్శన హెూమం కార్యక్రమం దేవస్థానం వారు ఏర్పాటు చేయడమైనది. దంపతులు లేక ఇద్దరు 1500 /- రూపాయలు టికెట్ చెల్లించి ఈ కార్యక్రమంలో పాల్గొన వచ్చును. వారికి దేవస్థానం వారు శ్రీ స్వామివారి శేష వస్త్రములు లడ్డు ప్రసాదములు మరియు వేద పండితుల చే వేద ఆశీర్వచనం కల్పించ బడును. శ్రీ స్వామివారి సేవలో శ్రీమతి కె. వాణి.వీ.ా.జ,దీ.జు.ణఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి

## ఐదవ రోజుకు చేరిన ఎమ్మిగనూరు జిల్లా దీక్షలు

**ప్రధాన కూడలిలో నిరసన తెలిపిన ఉద్యమకారులు**

**ఎమ్మిగనూరు ప్రజలకు రాజకీయ ప్రజాప్రతినిధులు క్షమాపణలు చెప్పాలి**

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు జనవరి 8 నియోజకవర్గంలో ప్రధాన కూడలిలో ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. ఎమ్మిగనూరు ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మిగనూరు జిల్లా సాధనకు మద్దతు తెలుపుతూ ఉంటే రాజకీయ ప్రజా ప్రతినిధులు మాత్రం స్పందించడం లేదని జేఏసీ నాయకులు ధ్వజమెత్తారు. ఎమ్మిగనూరు రాజకీయ ప్రజా ప్రతినిధులు తక్షణమే ఎమ్మిగనూరు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు ప్రజలను కేవలం ఓట్లకు సీట్లకు మాత్రమే కావాలనుకుంటే రాబోయే రోజుల్లో రాజకీయ నాయకుల పరిస్థితి వేరే లా ఉంటుందని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ముఖ్యంగా వైసిపి పార్టీ నాయకులు ఎమ్మిగనూరు ప్రజల మీద ఉండే నమ్మకాన్ని నిరూపించుకోవాలని ఆదోని జిల్లాకు మద్దతు తెలిపి ఆదోని జిల్లాకు అడ్డుపడింది మీ పార్టీ నే అని విమర్శించారు. గత మీ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజనలో రాయలసీమ ప్రాంతాన్ని మరిచి ఈ పశ్చిమ ప్రాంతంపై కక్ష కట్టి ఆదోని ని జిల్లా చేయలేదని మరి ఇప్పుడు ప్రస్తుతం రాజకీయ లబ్ధి కోసం ఉనికి కోసం వందల వాహనాలతో వెళ్లి మద్దతు ఇవ్వడం చాలా హాస్యాస్పదమని దుయ్యబట్టారు. ఇప్పుడు ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్ష కోరిక మేరకు ఎమ్మిగనూరు జిల్లాకు మీ సంపూర్ణమైన మద్దతు ఉందా లేదా అనేది ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్ రాజోలప్ప రాము పరమేష్ ఓబులేషు పేటయ్య గోవిందమ్మ రఘు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ప్రారంభమైన ట్రైన్లను తుగ్గలిలో ఆపాలి



తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:

గుంతకల్ డివిజన్ రైల్వే పరిధిలో కొత్తగా ప్రారంభమైన ట్రైన్లను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలని బిజెపి నాయకులు మరియు ప్రజాప్రతినిధులు రైల్వే అధికారులకు వినతిపత్రాన్ని గురువారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా వారు రైల్వే అధికారులతో మాట్లాడుతూ కొత్తగా ప్రారంభమైన ధర్మవరం నుండి నరసాపురం, గుంతకల్ నుండి మార్కాపురం ట్రైన్లను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు ఆపాలని డిఆర్ఎం ఆఫీస్ నందు తుగ్గలి మండల బిజెపి అధ్యక్షులు టైలర్ లక్ష్మన్న,ఏబీవీపీ సీనియర్ నాయకులు బెస్త కిష్టయ్య,మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్,మాజీ బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మణ స్వామి,ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రాంపల్లి రంగయ్య,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు ఆకుల దేవేంద్ర తదితరులు పాల్గొని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లే చుట్టుపక్కల గ్రామ ప్రజలు తుగ్గలి రైల్వే స్టేషన్ కు అధిక సంఖ్యలో వస్తారని వారు తెలియజేశారు. నూతనంగా ప్రారంభమైన రైళ్లను ఇక్కడ నిలపలేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని,కావున ప్రజలను దృష్టిలో ఉంచుకొని నూతనంగా ప్రారంభమైన రైలను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలని వారు తెలియజేశారు.

## నియోజవర్గంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ సుడిగాలి పర్యటన...!

- వార్డెన్ పై రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ ఆగ్రహం..!
- ఐసిడిఎస్ అధికారుల పనితీరుపై సంతృప్తి
- మధ్యాహ్న భోజనం పై అసంతృప్తి...
- వార్డెన్ కు షోకాజ్ నోటీసులు జారీ చేయండి
- తక్కువ నాణ్యత సరుకుల పంపిణీ పై ఆగ్రహం

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జనవరి 8 -



: పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మపురం అంచె వద్ద ఉన్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల వార్డెన్ పై రాష్ట్ర ఫుడ్ కమీషన్ మెంబర్ ఈ .లక్ష్మరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నియోజవర్గ పరిధిలోని నందికొట్కూరు మరియు పగిడ్యాల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా కొణిదెల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు అయినా 1 మరియు 2 వ సెంటర్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలిస్తూ ఫుడ్ స్టాక్ వెరిఫికేషన్ సమయంలో రిజిస్టర్ లో రిమార్క్స్ నమోదు చేయాలని అంతేగాక విజిటర్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు .గర్భవతులు , బాలింతలకు అందించే టి .హెచ్ .ఆర్ రికార్డును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేగాక లబ్ధిదారులు టీ హెచ్ ఆర్ అందుకున్నారా లేరా అనే విషయంపై లబ్ధిదారులకు ఆయనే స్వయంగా ఫోన్ చేయడంతో తమకు సక్రమంగా సరుకులు అందుతున్నాయని లబ్ధిదారులు సమాధానం ఇవ్వడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ పావని ని అభినందిస్తూ ఐసిడిఎస్ అధికారుల పనితీరు సక్రమంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో ఎగ్గు కర్రీలో మసాలాకు బదులు పప్పుల పొడి వేయడం, కలర్ రైస్ లో నూనె తక్కువగా వేయడం మరియు 400 గుడ్లు సరఫరా చేయాల్సి ఉండగా 360 గుడ్లు మాత్రమే ఆయన తనిఖీలలో తేలడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయురాలుకు , వంట ఏజెన్సీ కి మెమో జారీ చేయాలని మండల విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక లక్ష్మపురం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలల్లోని వంటగదిని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ పరిశీలించారు. విద్యార్థినీలకు వండుతున్న వంటలు అన్నం, పప్పు, సాంబారు సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆగ్రహించారు. మెనూ పాటించడం లేదని వార్డెన్ కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థిని లకు ఉడికి ఉడకని అన్నం, నీళ్ల చారు వడ్డీస్తున్నారని. మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇలాంటి అన్నం వడ్డీంచలేదని అసహనం వ్యక్తం చేశారు. స్టోర్ రూములో సక్రమంగా కూరగాయలు లేకపోవడంతో విద్యార్థినిలకు ఏమీ కూరలు చేస్తున్నారో అర్థమవుతుందని

తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలకు సరఫరా చేస్తున్న పల్లీ, కంది పప్పు, నాణ్యమైనవి సరఫరా చేయాలని లేనిచో కాంట్రాక్టు రద్దు చేస్తామని కాంట్రాక్టర్ ను మందలించారు.

ఏది ఏమైనా

లక్ష్మపురం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ వంటశాల సిబ్బందిపై అసతృప్తి వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి ఆయన వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ,ఫుడ్ సేఫ్టీ అధికారులు , ఐసిడిఎస్ సిడిపివో మంగావళి, సూపర్వైజర్లు ఆశీర్వాదమ్మ, వెంకటేశ్వరమ్మ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లీవ్ డ్రగ్స్ - సేవ్ లైఫ్.. ఎంపీ ముఖాముఖి

**డ్రగ్స్ కు దూరంగా విద్యార్థులు, యువత ఉండాలి.**

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 8:




నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని శ్రీ లక్ష్మ వెంకటేశ్వర కల్యాణ మండపం(ఆల్వాల సత్రం )లో ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం లీవ్ డ్రగ్స్ - సేవ్ లైఫ్ అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణకు కొరకు విద్యార్థులతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు మార్గంలో పయనిస్తే వారితో పాటు వారి కుటుంబ తీవ్రంగా నష్టపోతుందని, సమాజంలో గౌరవంగా నిలిచి జీవించేందుకు యువత పోటీపడాలని, డ్రగ్స్, మారకద్రవ్యా ల నివారణకు యువత నడుం బగించాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. విద్యార్థులు, యువత చెడుకు దూరంగా ఉంటూ నవ సమాజం కోసం పనిచేయాలని, ఆదర్శ పౌరులుగా రాణిస్తారణి ఆశిస్తున్నాం అన్నారు. నందికొట్కూరు సి ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఈగల్ టీమ్ కూడా పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల గురుంచి, అలాగే చట్టాల గురుంచి వివరించారు. ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు తురకా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్ టైమ్స్ అధినేత షేక్ నిజామ్ మాట్లాడుతూ మా వంతుగా సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతో డ్రగ్స్ గురించి అవగాహనా చేసామన్నారు. ఈ కార్యక్రమాన్ని యాంకర్ గా సమన్వయంగా నడిపించడం జరిగింది. ఈ మంచి కార్యక్రమంను ఏర్పాటుకు కృషి చేసిన ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు నాగరాజును ఎంపీ శబరి అభినందించారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు రఘురామిరెడ్డి, కౌన్సిలర్ లాలు, టీడీపీ యూత్ నాయకులు ఎన్ ఎం జె అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## అడవిలోని మూగ జీవలను వేటాడితే కఠిన చర్యలు తప్పవు - డోన్ డిఎస్పి

బేతంచెర్ల: ఉత్తేజిత ప్రతినిధి :



అడవిలోని మూగ జీవలను వేటాడి చంపిన, విద్యుత్ షాక్ తో చంపిన జీవిత ఖైదు తప్పదని డోన్ డిఎస్పి శ్రీనివాసులు అన్నారు. గురువారం బేతంచెర్ల పోలీస్ స్టేషన్ లో సిఐ డి వెంకటేశ్వరరావు, వెం??ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన మండల పరిధిలోని రహిమాన్ పురం గ్రామానికి చెందిన 7 మంది వ్యక్తులు అంబాపురం గ్రామ పొలాలలో కుందేళ్ల వేటకు వెళ్లేవారు. అంతకుముందు కొందరు వేటగాళ్ళు అడవి పందులను వేటాడటానికి సుమారు 2.కి.మీ మేర బైన్డింగ్ వైర్ తో 11 కెవి విద్యుత్ లైన్ కు విద్యుత్ ను సరఫరా చేశారు. గమనించని రహిమాన్ పురం గ్రామానికి చెందిన బద్దల పెద్దయ్య (50) అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. మృతుని కుమారుడు బద్దల సుమంత్ పిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు విచారణలో బేతంచెర్లకు చెందిన తాలూరి లింగేశ్వరుడు,రామల్లకోట సిరన్న,జింక రామాంజనేయులు,మండ్ల సంజన్నలు అడవి పందుల కోసం విద్యుత్ వైర్లు అమర్చారని తెలడంతో గురువారం ముచ్చట్ల మల్లిఖార్జున స్వామి ఆలయ సమీపంలోఅరెస్ట్ చేసినట్లు తెలిపారు. మండలంలోమూగ జీవలను వేటాడే బ్యాచ్ లను గుర్తించమని త్వరలో వారిపై చర్యలు తప్పవన్నారు. పొలాల్లో పందులు,కుందేళ్ల కొరకు విద్యుత్ షాక్ ఏర్పాటు చేయడం,ప్రజల ప్రాణాలకు హాని కలిగించిన 105 బిఎన్ఎస్ మేరకు కేసులు నమోదు చేసి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గురు బాబు,దస్తగిరి,సురేష్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షమానికి, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ, సీసీ రోడ్డుకు భూమి పూజ**

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 8 :




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్యలకు అండగా ఉండేందుకు సీఎంఆర్ఎఫ్ ప్రవేశ పెట్టడం జరిగింది ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ )నుంచి నందికొట్కూరు నియోజకవర్గం లోని మిడ్తూరు మండలం లోని గ్రామానికి చెందిన మధుసూదన్ అయ్యాకు రూ 76,818/- లు బన్నూరు రామకృష్ణ రెడ్డి కి రూ 55,950/- ల కు సంబందించిన చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం మిడ్తూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే సి సి రోడ్డు భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలను అన్ని విధాల ఆదుకుంటూ గ్రామాల అభివృద్ధి సంక్షమం నా సంకల్పంగా భావించి పాలన కొనసాగించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ శివరామి రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ సర్వోత్తం రెడ్డి, రవీంద్రబాబు, చింతలపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, నరసింహ గౌడ్, గోకారి, గుడిపాడు మహేష్, మనోహర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చాకర్ వలి, రమణా రెడ్డి, దేరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, తిమ్మాపురం నారాయణ రెడ్డి, కలమందల సర్వోతం రెడ్డి, సుంకేసుల భూపాల్ రెడ్డి,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు..

# వారంతా కొత్త ఫాస్ట్‌ట్యాగ్ తీసుకోవాలి..




వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం ఫాస్‌ట్యాగ్ వినియోగిస్తున్నారో వారికి కీలక సూచనలు చేసింది జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్‌హెచ్‌ఏఐ. ఈనెల 15వ తేదీ లోపు అంటే రేపటి లోపు మరో బ్యాంక్ నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ కొనుగోలు చేయాలని కోరింది. ఫాస్ట్‌ట్యాగ్ వినియోగిస్తున్న వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ వినియోగిస్తున్నారో వారంతే ఈనెల 15వ తేదీలోగా మరో బ్యాంక్ నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ తీసుకోవాలని సూచించింది నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనాా×%). దీంతో టోల్ ప్లాజాల వద్ద పెనాల్టీలు, రెట్టింపు ఫీ చెల్లించాల్సిన పరిస్థితుల నుంచి తప్పించుకోవచ్చని పేర్కొంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ విధించిన ఆంక్షలు మార్చి 15వ తేదీ తర్వాత అమలులోకి రానున్నాయి. దీంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ సేవలన్నీ నిలిచిపోతాయి. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఏఐ పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులకు కీలక సూచనలు చేసింది.

ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు ఈ నెల 15 తర్వాత తమ బ్యాలెన్స్ టాపప్ లేదా రీఛార్జ్ చేసుకోలేరు. అయితే, పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ లో బ్యాలెన్స్ ఉంటే దానిని మార్చి 15 తర్వాత కూడా ఉపయోగించుకునే వీలుంటుంది. కానీ, సరిపడా బ్యాలెన్స్ లేని సందర్భంలో పెనాల్టీలు లేదా రెట్టింపు ఫీజులు కట్టాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలి. ఏవైనా సందేహాలు ఉంటే పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు తమ బ్యాంకులను సంప్రదించాలని లేదంటే ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ వెబ్ సైట్లోని ప్రశ్నలు- సమాధానాలను పరిశీలించొచ్చని ఎన్‌హెచ్‌ఏఐ సూచించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్) వినియోగదార్లతో పాటు వ్యాపారులు తమ బ్యాంక్ అకౌంట్లను మార్చి 15వ తేదీ లోపు ఇతర బ్యాంకులకు మార్చుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఫిబ్రవరి నెలలోనే సూచించిన సంగతి తెలిసింది. ఆర్‌బీఐ ఆంక్షలు తొలుత మార్చి 1 నుంచే అమలులోకి రావాల్సి ఉంది. అయితే, మరి కాస్త సమయం ఇస్తూ గడువును మార్చి 15కు పొడిగించారు. ఇప్పుడు ఈ గడువు సైతం మరో రోజులోనే ముగియనుంది. ఇప్పుడు మరోసారి పొడిగింటే అవకాశాలు లేనట్లే కనిపిస్తోంది. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి అప్డేట్ లేదు. దేశ వ్యాప్తంగా మొత్తం 8 కోట్లకుపైగా పాస్ట్ ట్యాగ్ లు వినియోగంలో ఉన్నాయి.

# మరో కంపెనీ వాటా మొత్తం కొనుగోలు..



భారత అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ తన వ్యాపారాల్ని విస్తరించడంలో దూసుకెళు ్తున్నారు. తాజాగా మరో డీల్ చేసుకున్నారు. ఇప్పటికే వాల్ట్ డిస్నీతో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రకటించగా.. ఇప్పుడు మరో కీలక ప్రకటన చేసింది.

వయాకామ్18లో మరో సంస్థకు ఉన్న13 శాతం వాటాల్ని కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. ఇండియా టెలివిజన్ రంగం వ్యాపారంలో తమకు ఉన్న వాటాల్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయిస్తున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం రోజు ప్రకటన చేసింది. ఈ మేరకు ఇప్పటికే రెండు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరిందని వెల్లడించింది. అయితే నియంత్రణ సంస్థల నుంచి వచ్చే అనుమతులు మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా కొన్ని షరతులు విధించుకున్నామని.. వాటికి రెండు సంస్థలు కట్టుబడి ఉంటే మాత్రమే డీల్ ప్రాసెస్ పూర్తవుతుందని స్పష్టం చేసింది.

వయాకామ్18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్ కు ఉన్న 13.1 శాతం వాటాల్ని రూ. 4286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది.

ఇంకోవైపు రిలయన్స్, వయాకామ్18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాత మాత్రమే ఈ తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యాక కూడా పారామౌంట్ తన కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఇక ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే.. వయాకామ్ కంపెనీలో రిలయన్స్ వాటా 70.49 శాతానికి చేరుతుంది.

భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేస్తామని రిలయన్స్ ఇండస్ట్రస్, అమెరికా సంస్థ వాల్ట్ డిస్నీ ఇప్పటికే ప్రకటించాయి. విభిన్న భాషల్లో మొత్తం 120 టీవీ ఛానెల్స్ (స్టార్ ప్లస్, కలర్స్, స్టార్ గోల్డ్ వంటి ఎంటర్‌టైన్మెంట్ ఛానెళ్లు, స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్18 వంటి క్రీడా ఛానెళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ (హాట్‌స్టార్, జియో సినిమా) కలిగి ఉండటం సహా దేశవ్యాప్తంగా చూస్తే 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలోనే అతిపెద్ద సంస్థగా ఇది అవతరిస్తుంది. డీల్‌లో భాగంగా.. స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుందని రెండు సంస్థలు తెలిపాయి. విలీనం అనంతరం.. సంస్థ విలువ రూ. 70,352 కోట్లుగా ఉండొచ్చని అంచనా. ఇంకా సోనీ, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలతో పోటీపడేందుకు విలీన అనంతర సంస్థలో రూ. 11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు అంగీకరించింది రిలయన్స్ ఇండస్ట్రీస్.

# శాలరీ, అద్దె, క్యాష్ విత్ డ్రా, డిపాజిట్లు..

ఆదాయపు పన్ను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, కొన్ని లావాదేవీలపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ కట్ అవుతుంది. అందులో జీతం, ఇంటి అద్దే, వడ్డీ ఆదాయాలు, నగదు ఉపసంహరణ, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటివి ఉన్నాయి. మరి ఆయా ట్రాన్సాక్షన్లపై దేనికి ఎంత టీడీఎస్ రేటు ఉంది? అనే లిస్ట్ ఓసారి పరిశీలిద్దాం. జీతం, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం, కమీషన్, ఇంటి రెంటు, డివిడెండ్లు వంటి ఆదాయాలపై నిర్దేశిత పరిమితి దాటి రాబడి ఉంటే ఆయా ట్రాన్సాక్షన్లపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్) కట్ అవుతుంది. అయితే, టీడీఎస్ అనేది నిబంధనల ప్రకారం.. ఒక్కో ట్రాన్సాక్షన్‌కు ఒక్కో విధంగా ఉంది. ఉదాహరణకు ఒక వ్యక్తి నెలకు రూ.50 వేలు ఆ పైన ఇంటి రెంటు చెల్లిస్తున్నాడు అనుకుందాం. ఇంటి యజమానికి రెంటు చెల్లించే ముందే దానిపై 5 శాతం టీడీఎస్ కట్టాల్సి ఉంటుంది. టీడీఎస్ డిడక్షన్‌కి సంబంధించిన రూల్స్ కచ్చితంగా అనుసరించాల్సి ఉంటుంది. అలాగే టీడీఎస్ రిటర్న్ ఫైల్ చేయాలి. లేదంటే పెనాల్టీలు పడే అవకాశం ఉంది. కొన్ని సార్లు చట్టపరమైన చర్యలూ ఎదుర్కోవలసి వస్తుంది.

**194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి.సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.**

టీడీఎస్ రేట్లు అనేవి ఆదాయ స్థాయి, ఎక్కడి నుంచి వస్తుంది?, ఆదాయం పొదుతున్న వ్యక్తి రెసిడెంటా, నాన్ రెసిడెంటా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని కేసుల్లో టీడీఎస్ డిడక్ట్ చేయకపోతే 7 ఏళ్ల వరకు జైలు శిక్ష సైతం పడే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 276బీ ప్రకారం జైలు శిక్ష సైతం ఉంటుంది. డబ్బులు చెల్లిస్తున్నప్పుడు సంబంధిత రేటులో టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది. నిర్దేశిత సమయంలోపు టీడీఎస్ సర్టిఫికేట్ తీసుకోవాలి. ఇంటి రెంటు విషయానికి వస్తే రూ.50 వేలు, ఆపైన రెంటు చెల్లిస్తే అద్దెకు ఉండే వ్యక్తి ఫామ్ 26క్యూసీ దాఖలు చేసిన తర్వాత యజమానికి 15 రోజుల్లోగా ఫామ్ 16సీ అందించాల్సి ఉంటుంది.

ఏ ట్రాన్సాక్షన్లకు ఎంత టీడీఎస్ రేటు?

సెక్షన్ 192 ప్రకారం నెలవారీ జీతంపై బేసిక్ ఎగ్జెంప్షన్ ఉంటుంది. బేసిక్ శాలరీని బట్టి టీడీఎస్ కట్ చేస్తాయి కంపెనీలు

సెక్షన్ 192ఏ ప్రకారం.. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ప్రీమెచ్యూర్ విత్ డ్రా చేస్తే రూ.50 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన విత్ డ్రా చేస్తే పాన్ కార్డు ఇచ్చిన వారికి 10 శాతం, పాన్ కార్డు ఇవ్వకుంటే 20 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 193 ప్రకారం.. సెక్యూరిటీలపై వడ్డీ రూ.5000 వరకు మినహాయింపు ఉంటుంది. ఈ లిమిట్ దాటితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194 ప్రకారం.. డివిడెండ్ ఆదాయంపై రూ.5000 వరకు మినహాయింపు లభిస్తుంది. ఈ పరిమితి దాటితే 10 శాతం టీడీఎస్ ఉంటుంది. సెక్షన్ 194ఏ ప్రకారం.. బ్యాంకులు, పోస్టాఫీసు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం సీనియర్ సిటిజన్లకు అయితే రూ.50 వేల వరకు మినహాయింపు లభిస్తుంది. జనరల్ కస్టమర్లకు రూ.40 వేల వరకు ఎలాంటి టీడీఎస్ ఉండదు. లిమిట్ దాటితే 10 శాతం చొప్పున టీడీఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194బీ ప్రకారం.. లాటరీ, పజిల్స్, కార్డు ఆటల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194బీఏ ప్రకారం.. ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా ఆదాయం వస్తే ఎలాంటి మినహాయింపులు లేవు. 30 శాతం టీడీఎస్ కట్టాల్సిందే. సెక్షన్ 194బీబీ ప్రకారం.. గుర్రపు పందేల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ పడుతుంది.



సెక్షన్ 194డీ ప్రకారం.. వ్యక్తులు, కంపెనీలకు ఇన్సూరెన్స్ కమీషన్ వస్తే రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే వ్యక్తులకు అయితే 5 శాతం, కంపెనీలకు అయితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194డీఏ ప్రకారం.. లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియం రూ.1 లక్ష వరకు మినహాయింపు ఉంటుంది. దాటితే 5 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.

194ఐ ప్రకారం.. ఇంటి అద్దె విషయంలో ప్లాంట్, మెషనరీ కోసం రూ.2,40,000 వరకు మినహాయింపు ఉంటుంది ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే ల్యాండ్, బిల్డింగ్, ఫర్నీచర్ దాని కోసం రూ.2.40 లక్షల మినహాయింపు ఉంటుంది. ఆపైన 10 శాతం టీడీఎస్ కట్టాలి. 194 ఐఏ ప్రకారం.. వ్యవసాయ భూమి మినహా స్థిరాస్తి లావాదేవీలకు రూ.50 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 1 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఎన్ ప్రకారం.. క్యాష్ విత్ డ్రా చేసినప్పుడు కోఆపరేటివ్ సొసైటీల్లో రూ.3 కోట్లు, ఇతరులకు రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. వివిధ బ్యాంకు ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేస్తే రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. యాప్ ల ద్వారా విత్ డ్రా చేస్తే రూ.20 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే రూ.1 కోటి దాటితే 5 శాతం టీడీఎస్ పడుతుంది.

# క్రిస్టియన్లకు, పార్శీలకు సీఏఏ వర్తింపు.. కానీ ముస్లింలకు మాత్రం నో..



ప్రస్తుతం దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి వచ్చింది. ఈ సీఏఏ ద్వారా 3 దేశాల్లో ఉన్న మైనారిటీలు అక్కడ హింసకు గురై.. శరణార్థులుగా సరిహద్దులు దాటి భారత్‌లోకి చేరుకుని నివసిస్తున్న 6 మతాలకు చెందిన వారికి భారత పౌరసత్వం అందించనున్నారు. అయితే ఇందులో ముస్లింలకు పౌరసత్వం ఇవ్వకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్శీలు, క్రిస్టియన్లకు కూడా భారత పౌరసత్వం అందించి.. ముస్లింలను మినహాయించడం ఏంటనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రశ్నలకు తాజాగా కేంద్రమంత్రి అమిత్ షా సమాధానాలు ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2019 లోనే ఈ సీఏఏ పార్లమెంటు ఆమోదం పొందినా.. అమలు చేయడానికి మాత్రం దాదాపు 5 ఏళ్లు పట్టింది. ఇందుకు ప్రధాన కారణం.. సీఏఏ ద్వారా ముస్లింలకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం నిరాకరించడం. దీని వల్లే ప్రస్తుతం దేశంలోని కొన్ని వర్గాలు, ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన, నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. అయితే పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి భారత దేశంలోని వలస వచ్చిన హిందువులు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, పార్శీలు, బౌద్ధులకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఈ సీఏఏను తీసుకువచ్చారు. అయితే ఇందులో ముస్లింలకు అవకాశం కల్పించకపోవడమే వివాదానికి కారణం అయింది. ముస్లింలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదు అనే విషయాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తాజాగా స్పష్టం చేశారు. దేశంలోని ప్రతిపక్షాలు, కొన్ని వర్గాలు.. సీఏఏ అమలుపై చేస్తున్న విమర్శలను అమిత్ షా సమర్థవంతంగా తిప్పికొట్టారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాల్లో మతపరమైన హింసకు గురై.. 2014 డిసెంబర్ 31 వ తేదీకి ముందు భారత్‌లోకి శరణార్థులుగా వచ్చిన వారికి పౌరసత్వం కల్పించేందుకే ఈ సీఏఏను తీసుకువచ్చినట్లు అమిత్ షా స్పష్టం చేశారు. భారత్‌లో పుట్టని మతాలు అయిన పార్శీలు, క్రిస్టియన్లకు కూడా భారత పౌరసత్వం కల్పించి.. ముస్లింలను ఎందుకు వదిలేశారు అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిం జనాభా కారణంగా ప్రస్తుతం ఆ ప్రాంతం భారతదేశంలో భాగం కాదని.. వారికోసం కొంత భూభాగం ఇచ్చేశారని తెలిపారు. ఈ సందర్భంగానే అఖండ భారత్‌లో భాగమై మతపరమైన హింసకు గురైన వారికి ఆశ్రయం కల్పించడం భారత దేశానికి నైతికంగా, రాజ్యాంగ పరంగా బాధ్యత అని తాను నమ్ముతానని అమిత్ షా స్పష్టం చేశారు. అఖండ భారత్ అంటే ప్రస్తుతం ఉన్న భారత్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, నేపాల్, మయన్మార్, పాకిస్తాన్, శ్రీలంక, టిబెట్‌లలో విస్తరించి ఉంది. దేశ విభజన సమయంలో పాకిస్థాన్‌లో 23 శాతం మంది హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం ఆ సంఖ్య 3.7 శాతానికి పడిపోయిందని తెలిపారు. వారంతా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. వారంతా భారత్‌కు రాలేదని.. బలవంతంగా మతమార్పిడికి గురయ్యారని.. తీవ్ర అవమానాలకు గురయ్యారని పేర్కొన్నారు. ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించబడ్డారని వెల్లడించారు. వారంతా ఎక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. మన భారత పార్లమెంటు, రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకోకూడదా అని అన్నారు. 1951 లో బంగ్లాదేశ్ జనాభాలో 22 శాతం హిందువులు ఉండగా.. 2011 లో అది 10 శాతానికి తగ్గిపోయిందని తెలిపారు. 1992 లో ఆఫ్ఘనిస్థాన్‌లో 2 లక్షల మంది సిక్కులు, హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం అక్కడ 500 మంది మాత్రమే మిగిలిపోయారని వెల్లడించారు. అలాంటి వారు తమ మత విశ్వాసాల ప్రకారం జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు. అఖండ భారత్‌గా ఉన్నప్పుడు వాళ్లు కూడా మన సోదరులు, సోదరీమణులు, తల్లులు అని అమిత్ షా తెలిపారు.

ఇక ముస్లింలలో షియా, బలూచ్, అహ్మదీయులు తీవ్రంగా పీడించబడుతున్నారని.. వారి గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అన్ని వర్గాలను కలిపి ముస్లిం కూటమిగానే పరిగణిస్తారని వెల్లడించారు. అయితే ముస్లింలు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిన అమిత్ షా.. దాని కోసం రాజ్యాంగంలో ఒక నిబంధన కూడా ఉందని తెలిపారు. ముస్లింలు కూడా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని.. అయితే జాతీయ భద్రత, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

**1951 లో బంగ్లాదేశ్ జనాభాలో 22 శాతం హిందువులు ఉండగా.. 2011 లో అది 10 శాతానికి తగ్గిపోయిందని తెలిపారు. 1992 లో ఆఫ్ఘనిస్థాన్‌లో 2 లక్షల మంది సిక్కులు, హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం అక్కడ 500 మంది మాత్రమే మిగిలిపోయారని వెల్లడించారు. అలాంటి వారు తమ మత విశ్వాసాల ప్రకారం జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు. అఖండ భారత్‌గా ఉన్నప్పుడు వాళ్లు కూడా మన సోదరులు, సోదరీమణులు, తల్లులు అని అమిత్ షా తెలిపారు. ఇక ముస్లింలలో షియా, బలూచ్, అహ్మదీయులు తీవ్రంగా పీడించబడుతున్నారని.. వారి గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అన్ని వర్గాలను కలిపి ముస్లిం కూటమిగానే పరిగణిస్తారని వెల్లడించారు. అయితే ముస్లింలు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిన అమిత్ షా.. దాని కోసం రాజ్యాంగంలో ఒక నిబంధన కూడా ఉందని తెలిపారు.**

ఎలాంటి పత్రాలు లేకుండా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి సరిహద్దులు దాటి భారత్‌లోకి వచ్చిన మైనారిటీలకు పౌరసత్వం అందించేందుకే ఈ సీఏఏ చట్టమని స్పష్టం చేశారు. ఇక ఎలాంటి పత్రాలు లేకుండా శరణార్థులుగా వచ్చిన వారికి సంబంధించి ప్రభుత్వం ఒక పరిష్కారాన్ని కనుక్కుంటుందని అమిత్ షా తెలిపారు. తనకు తెలిసి 85 శాతం మందికిపైగా శరణార్థులకు పత్రాలు ఉన్నాయని వెల్లడించారు.

# కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూ





ఎన్నికల కమిషనర్లుగా అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ, అరుణ్ గోయల్ అనుహ్య రాజీనామాతో కేంద్ర ఎన్నికల సంఘంలో ఏర్పడిన ఖాళీల భర్తీకి కసరత్తు కొలిక్కి వచ్చింది. ప్రధాని నేతృత్వంలో సెలక్షన్ కమిటీ గురువారం భేటీ అయ్యింది. మొత్తం 212 మంది పేర్లలో ఆరుగుర్ని వడపోసి .. చివరకు ఇద్దర్ని ఎంపిక చేశారు. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కానీ, ఇంతలోనే కాంగ్రెస్ ఎంపీ లీక్‌లు ఇవ్వడం గమనార్హం.

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించినట్టు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌధరీ గురువారం వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్నికల కమిషనర్ల నియమాక కమిటీలో అధీర్ రంజన్ చౌధురి సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం ప్రధాని ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్ కుమార్ కొనసాగుతుండగా.. సహాయ కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించారు. అనూప్ చంద్ర పాండే గత ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయగా.. గతవారం మరో కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. కొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా.. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దీంతో ఇద్దరు కమిషనర్ల నియామకం అనివార్యమైంది. కానీ, కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే.. అధీర్ రంజన్ ఛౌదరీ పేర్లను వెల్లడించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధీర్‌తో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం అధీర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది.. తొలుత నాకు 212 పేర్లను పంపించారు.. సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను వెల్లడించారు. చివరకు పంజాబ్‌కు చెందిన సుఖ్‌బీర్ సింగ్ సంధు, కేరళకు చెందిన జ్ఞానేశ్ కుమార్‌లను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి' అని ఆయన వ్యాఖ్యానించారు.

# జమిలీ ఎన్నికలకు జై కొట్టిన కోవింద్ కమిటీ..

ప్రస్తుతం దేశవ్యాప్తంగా జమిలీ ఎన్నికలు అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూ ప్రధాని మోదీ గత కొన్నాళు ్లగా తన వాణిని వినిపిస్తూ ఉన్నారు. అయితే, జమిలీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా అనే చర్చ రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ క్రమంలోనే ఒకే దేశం ఒకే ఎన్నికపై కసరత్తు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కమిటీని నియమించింది. తాజాగా ఈ కమిటీ నివేదిక అందజేసింది. నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ కీలక ప్రతిపాదనలు చేసింది. దీనికి సంబంధించి న నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసిన కమిటీ.. జమిలీ ఎన్నికలకు జైకొట్టింది. మొదటగా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఒకవేళ హంగ్ ఏర్పడితే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం మరో ఐదేళ్లకు ఎన్నికలను మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని సూచించింది. తొలిసారి జరిగే జమిలీ ఎన్నికలకు అన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితి లోక్‌సభ ఎన్నికల తేదీ నాటికే ముగుస్తుందని స్పష్టం చేసింది. జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కమిటీలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు పేర్కొంది. జమిలీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ప్రణాళిక ఉండాలని, అందుకు అవసరమైన సామాగ్రి, సిబ్బంది, భద్రతా బలగాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. జమిలీ ఎన్నికల ఉమ్మడి ఓటర్ల జాబితా, ఆయా రాష్ట్రాల అధికారులతో కలిసి లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు ఐడీ కార్డులను రూపొందించాల్సి ఉంటుంది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక'ల నిర్వహణ ద్వారా పారదర్శకత పెరుగుతుందని కోవింద్ కమిటీ అభిప్రాయపడింది. జమిలీ ఎన్నికల ద్వారా భారతీయుల ఆకాంక్షలు సాకారమవుతాయని, అలాగే, పరిపాలనా వ్యవస్థ వృద్ధి చెందుతుందని నివేదిక పేర్కొంది. దేశంలో ప్రస్తుత ప్రభుత్వ పదవీకాలం ముగిసినప్పుడు లేదా కొన్ని కారణాల వల్ల రద్దైనప్పుడు పార్లమెంటు సభ్యులను ఎన్నుకునే సాధారణ ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతాయి. అయితే, ఒకే దేశం.. ఒకే ఎన్నిక గురించి ప్రదాని నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ప్రస్తావించారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో 2024లో జమిలీ ఎన్నికలను చేర్చనున్నట్టు తెలిపారు. ఇక, రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, ఆర్థిక కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాశ్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేలు సభ్యులుగా ఉన్నారు. కాగా, దేశంలో 1967 వరకూ లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కొన్ని రాష్ట్రాల్లో గడువుకంటే ముందుగానే అసెంబ్లీలు రద్దయ్యాయి. అలాగే, లోక్‌సభ కూడా మొదటిసారి గడువుకు ముందే 1970లో రద్దుకాగా.. 1971లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు.

# క్రెడిట్ స్కోరు ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటున్నారా?




క్రెడిట్ కార్డుల్ని వాడే వారి సంఖ్య ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిందన్న సంగతి తెలిసిందే. ఈ క్రెడిట్ కార్డు వాడకం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇదే మీ వడ్డీ రేట్లను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే అందుకే మీ క్రెడిట్ స్కోరు ఎంత ఉందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటుండాలి. ఇప్పుడు పాన్ కార్డుతో క్రెడిట్ స్కోరు ఎలా చెక్ చేసుకోవాలో చూద్దాం.

ప్రస్తుత రోజుల్లో డెబిట్ కార్డు కంటే క్రెడిట్ కార్డు వాడకం ఎక్కువైంది. అయితే క్రెడిట్ కార్డు వాడే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీనిపైనే మీ క్రెడిట్ హిస్టరీ ఆధారపడి ఉంటుంది. లిమిట్‌లో ఎక్కువ వాడినా, టైంకు బిల్ పే చేయకపోయినా క్రెడిట్ స్కోరుపై ప్రభావం చూపుతుంది. దీనిని బట్టే లోన్లపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే వడ్డీ తక్కువగా పడుతుందని చెప్పొచ్చు. క్రెడిట్ స్కోరు అనేది.. మన ఆర్థిక స్థితిగతుల్ని, రుణాలు తీర్చగలిగే సామర్థ్యాన్ని తెలిపే ఒక కొలమానం అని చెప్పొచ్చు. అందుకే క్రెడిట్ స్కోరును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం ఉత్తమం. దీని ద్వారానే మనం క్రెడిట్ స్కోరు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతాం. పాన్ కార్డు ద్వారా కూడా సిబిల్ స్కోరు చెక్ చేసుకోవచ్చు.

తొలుత మీ పాన్ కార్డు దగ్గర ఉంచుకోవాలి. దీంట్లో ఉన్న ప్రకారం మీ పేరు, పుట్టిన తేదీ, పాన్ కార్డు నంబర్లను క్రెడిట్ స్కోరు తెలిపే వెబ్‌సైట్లలో నమోదు చేయాల్సి వస్తుంది.

దేశంలో సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్వీఫాక్స్ వంటి చాలా క్రెడిట్ బ్యూరో సంస్థలు ఉన్నాయి. ఇవి క్రెడిట్ రిపోర్టుల్ని అందిస్తుంటాయి. వీటిల్లో దేన్నయినా మీరు ఎంచుకొని చెక్ చేసుకోవచ్చు. అయితే ఒకటి కంటే ఎక్కువ వెబ్‌సైట్లలో చెక్ చేసుకుంటే ఒక క్లారిటీ వస్తుంది.

# వివాహ బంధంలోకి అడుగుపెట్టారా?



మీకు ఇటీవలే వివాహం జరిగిందా? భవిష్యత్? కోసం ఇప్పటి నుంచే ఆలోచించండి. కొత్త జంట కచ్చితంగా మంచి ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. మరి కొత్తగా పెళ్లైన వారు తమ భవిష్యత్తు కోసం ఎలాంటి ఆర్థిక పాఠాలు నేర్చుకోవాలో ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

బ్యాచిలర్ జీవితానికి స్వస్తి పలుకుతూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారా? నిన్నటి వరకు ఎవరికి వారే అన్నట్లున్నవారు, పెళ్లి తరువాత మనం అనే కొత్త బంధంతో ముందుగు వెళ్లాలి. తమ భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయాల్లో ఇద్దరూ భాగస్వాములు కావాలి. భార్యాభర్తలు ఇద్దరూ ఒక మంచి అవగాహనతో ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. అప్పుడే భవిష్యత్ బంగారుమయం అవుతుంది. భవిష్యత్ కోసం ఆర్థిక ప్రణాళిక వేసుకోవడం తప్పనిసరి.

వాస్తవానికి పెళ్లయిన వెంటనే డబ్బు గురించి మాట్లాడటం కాస్త ఇబ్బందిగా ఉంటుందని చెప్పవచ్చు. కానీ, డబ్బుల విషయంలో ఎలాంటి మొహమాటానికి తావులేదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. భార్యాభర్తల మధ్య ఆరోగ్యకరమైన ఆర్థిక చర్చ.. వారి బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందంటున్నారు. అందుకే వివాహ బంధంలోకి అడుగు పెట్టిన కొత్త జంట.. ఆర్థిక విషయాలపై తమ జీవిత భాగస్వామి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.

భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు, పెట్టుబడులు, జీవిత లక్ష్యాల విషయంలో వ్యక్తుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండడం సహజం. కాబట్టి కొత్తగా పెళ్లైనవారు తమ అభిప్రాయాలను సమన్వయం చేసుకునే ప్రయత్నం చేయాలి. ఎలాంటి ఆర్థిక ప్రణాళిక వేసుకుంటే.. భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందో నిర్ణయించుకోవాలి. వాస్తవానికి ఒక జంటగా ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం తొలి రోజుల్లో కాస్త ఇబ్బందే. వ్యక్తిగత, ఆర్థిక లక్ష్యాలు భిన్నంగా ఉండవచ్చు. అందుకే భాగస్వామితో మీ లక్ష్యాల గురించి స్పష్టంగా చెప్పాలి. అలాగే మీ భాగస్వామి అభిప్రాయాలు సైతం అడిగి తెలుసుకోవాలి. అందులో ఇద్దరికి మధ్య ఉమ్మడిగా ఉన్న వాటిని ఒక చోట రాసి పెట్టుకోవాలి. ముఖ్యంగా సొంత ఇల్లు కొనడం, విహార యాత్రలకు వెళ్లడం, పదవీ విరమణ కోసం పొదుపు, తొందరగా పదవీ విరమణ లాంటి లక్ష్యాల గురించి చర్చించుకుని, ఒక పటిష్టమైన ప్రణాళిక వేసుకోవాలి.

కొత్త జీవితం ప్రారంభమైన వెంటనే ఆదాయం, అప్పులు, ఖర్చులు, వ్యక్తిగత అలవాట్లు తదితర ఆర్థిక అంశాలపై చర్చించేందుకు చాలా మంది సంకోచిస్తారు. కానీ ఆర్థిక విషయాలను నిజాయితీగా చర్చించుకోవాలి. నిజాయతీగా ఉండటం వల్ల దంపతుల మధ్య పరస్పర విశ్వాసం పెరుగుతుంది. అలాగే మీరు ఆర్థికంగా ఎక్కడున్నారో తెలుసుకోవడం సాధ్యమవుతుంది. సురక్షితమైన భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు వీలు కలుగుతుంది. ఖర్చు చేసే విషయంలో వ్యక్తుల మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఒకరు సేవింగ్స్ చేస్తే.. మరొకరు దుబారా ఖర్చులు చేస్తుంటారు. అలాగే ఒకరికి పెట్టుబడులపై అవగాహన ఉంటే.. మరొకరికి పొదుపు చేయడంపై దృష్టి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో దంపతులు తమ మధ్య సమన్వయం సాధించడం చాలా అవసరం. వాస్తవానికి ఒక వ్యక్తి బలం, మరో వ్యక్తి బలహీనతను దూరం చేయగలగాలి. అప్పుడే ఆర్థిక విషయాలపై మెరుగైన నియంత్రణ సాధించేందుకు వీలవుతుంది. ఫలితంగా భవిష్యత్ ఆర్థికంగా బాగుంటుంది.

# దుమ్మురేపుతున్న స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దుమ్మురేపుతున్నాయి. గత రెండు సెషన్లలో నష్టపోయిన సూచీలు ఇవాళ మళ్లీ రికార్డు స్థాయి లాభాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ ఒక దశలో ఇవాళ ఏకంగా 1000 పాయింట్లకుపైగా పెరిగింది. అయితే ఇదే క్రమంలో ఒక స్టాక్ గత మూడేళ్ల కాలంలో అదిరిపోయే రిటర్న్స్ అందించింది. ఏకంగా 400 శాతానికిపైగా పెరగడం విశేషం. ఆ స్టాక్ గురించి తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయి లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇటీవల డిసెంబర్ ఆరంభంలో దూసుకెళ్లిన సూచీలు గత రెండు ట్రేడింగ్ సెషన్లలో నష్టపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ ఇవాళ భారీగా పెరిగాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా పెరిగి 70 వేల 600 మార్కు సమీపంలో ఉంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 270 పాయింట్ల లాభంతో 21 వేల 200 మార్కు వద్ద ఉండటం విశేషం. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు పుంజుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ దూసుకెళ్తున్నాయి. అయితే మార్కెట్ల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ పరుగులు పెడుతోంది. నమ్ముకున్న



ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించింది. గత 3 సంవత్సరాల వ్యవధిలోనే ఏకంగా 400 శాతానికిపైగా రిటర్న్స్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఇదే కెవాల్ కిరణ్ క్లాతింగ్ లిమిటెడ్ స్టాక్. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ షార్ట్ టర్మ్‌లోనే మతిపోగొట్టే ప్రాఫిట్స్ అందించింది. దీంట్లో డబ్బులు పెట్టిన ఇన్వెస్టర్ మంచి లాభాలు అందుకున్నాడని చెప్పొచ్చు. గత మూడేళ్లుగా స్థిరంగా లాభాలు అందిస్తోంది. సరిగ్గా 3 సంవత్సరాల కిందట ఈ స్టాక్ ధర రూ. 153.30 వద్ద ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ. 790 లెవెల్స్‌కు చేరింది. అంటే ఏకంగా 417 శాతం వరకు పెరిగింది. ఈ లెక్కన మూడు సంవత్సరాల కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ఇప్పుడు వారి సంపద రూ. 5.16 లక్షలకు చేరింది. ఈ స్టాక్ ఆల్ టైం హై చూస్తే గనుక ఏకంగా 4068 శాతం పెరగడం విశేషం. అప్పుడు రూ. 19 షేరు నుంచి రూ. 790కి చేరింది. కెవాల్ కిరణ్ కంపెనీ విషయానికి వస్తే ఇది మెన్స్‌వియర్‌పై ఎక్కువ దృష్టి సారించింది. కిల్లర్, ఇంటిగ్రిటీ, లామన్ వంటి బ్రాండ్స్ దీనివే. ఇటీవలి సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ కంపెనీ మంచి ప్రదర్శన కనబరిచింది. రెవెన్యూ ఏకంగా 16 శాతం పుంజుకుంది. కంపెనీ నికర లాభం రూ. 50 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఇదే త్రైమాసికంలో ఇది రూ. 39 కోట్లుగా ఉండేది. ఇక ఐసీఐసీఐ సెక్యూరిటీస్ ఈ స్టాక్‌కు బై రేటింగ్ ఇచ్చింది. రానున్న రోజుల్లో రూ. 850 లెవెల్స్‌కు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. మార్కెట్ విలువ రూ. 4.71 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 827.45 కాగా.. కనిష్ట విలువ రూ. 364.15గా ఉంది.

# లాభాలే కాదు ఈ నష్టాలూ ఉంటాయి..

మీ క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేయాలనుకుంటున్నారా? అయితే కొన్ని విషయాలు ముందే తెలుసుకోండి. యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేయడం ద్వారా లాభాలతో పాటు కొన్ని ప్రతికూల అంశాలూ ఉన్నాయి. కొన్నిసార్లు ఇబ్బందులు పడాల్సి రావొచ్చు. ఆ వివరాలేంటో ఓసారి పరిశీలిద్దాం.

డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించటంలో భాగంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ)తో క్రెడిట్ కార్డులను సైతం లింక్ చేసుకునేందుకు అనుమతించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. రూపే క్రెడిట్ కార్డులు వాడుతున్నవారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికే చాలా బ్యాంకులు రూపే క్రెడిట్ కార్డుల వినియోగదారులకు యూపీఐతో లింక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటనలు చేశాయి. అయితే, ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేసుకోవడం ద్వారా ప్రయోజనాలే కాదు.. కొన్ని ప్రతికూలతలూ ఉన్నాయి. అవేంటో కచ్చితంగా తెలుసుకోవాలి.

లాభాలు.. బ్యాంకు ఖాతాలో డబ్బులుంటేనే యూపీఐ చెల్లింపులు చేయొచ్చు. ఆర్‌బీఐ నిర్ణయంతో రూపే క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేసి క్రెడిట్ లిమిట్ వరకు పేమెంట్లు చేయొచ్చు. తిరిగి చెల్లించేందుకు కొంత సమయం ఉంటుంది. సాధారణంగా క్రెడిట్ కార్డు చెల్లింపులపై రివార్డు పాయింట్లు వస్తాయి. డెబిట్ కార్డు ద్వారా జరిపే యూపీఐ పేమెంట్లకు ఎలాంటి రివార్డులు ఉండవు. అదే క్రెడిట్ కార్డు ద్వారా యూపీఐ చెల్లింపులపై రివార్డు పాయింట్లూ పొందొచ్చు. మీ చేతిలో ఫోన్ ఉంటే చాలు చెల్లింపులు చేయొచ్చు. ప్రతిసారీ కార్డును వెంట పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదు. పాయింట్ ఆఫ్ సేల్ (%ూూ%) కార్డు స్వైప్ మెషిన్లు లేని




చిన్న దుకాణాల్లోనూ యూపీఐ ద్వారా క్రెడిట్ కార్డులను వినియోగించుకోచ్చు. యూపీఐ ద్వారా జరిపే చిన్న చిన్న పేమెంట్లు కూడా బ్యాంక్ స్టేట్‌మెంట్‌లో దర్శనమిస్తాయి. అదే క్రెడిట్ కార్డు ద్వారా చేస్తే.. బ్యాంక్ స్టేట్‌మెంట్ క్లియర్‌గా ఉంటుంది. క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో మాత్రమే నమోదవుతాయి. ప్రతికూలతలు.. మాస్టర్, వీసా వంటి నెట్‌వర్క్‌లపై పనిచేసే క్రెడిట్ కార్డులను యూపీఐతో లింక్ చేసుకునే అవకాశం లేదు. కేవలం రూపే క్రెడిట్ కార్డులకు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు ద్వారా ట్రాన్సాక్షన్లపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధిస్తారు. వ్యాపారులపై దీని వల్ల అదనపు భారం పడుతుంది. అంటే యూపీఐతో జత చేసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వ్యాపారులు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఈ తరహా పేమెంట్లను వారు స్వీకరించటాని కి నిరాకరించవచ్చు. వ్యక్తిగత యూపీఐ ఐడీని ఉపయోగించే చిన్న వ్యాపారాలకు క్రెడిట్ కార్డ్‌లతో యూపీఐ లావాదేవీల పేమెంట్లు సాధ్యం కాదు. బ్యాంక్ ఖాతాలో నగదు లేకపోయినా క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు.

# అయ్యప్ప భక్తులకు మరో శుభవార్త..

కేరళలోని పత్తనంథిట్టా జిల్లా పెరియార్ అభయారణ్యంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామిని దర్శించుకోడానికి దేశం నలుమూలల నుంచే కాదు ప్రపంచవ్యాప్తంగా భక్తులు తరలివస్తారు. ఈ ఆలయంలో నవంబరు మూడో వారం నుంచి జనవరి మూడో వారం వరకూ జరిగే మండల-మకరు విళక్కు సీజన్‌లో స్వామి దర్శనం కోసం ఇరుముడితో పెద్ద సంఖ్యలో అయ్యప్పలు వస్తారు. ఈ సీజన్‌లోనే పూర్తిగా రెండు నెలల పాటు తెరిచి ఉంచే ఆలయం.. పూజలు ముగిసిన తర్వాత మూసివేస్తారు. శబరిమలకు వెళ్లే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడుపుతోన్న విషయం తెలిసిందే. తాజాగా,మరో రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం వందే భారత్ రైలును నడపాలని దక్షిణ రైల్వే నిర్ణయించింది. చెన్నై-కొట్టాయం మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైలును నడుపుతున్నట్టు ప్రకటించింది. ప్రత్యేక రైలును వారంలో రెండు రోజులు పాటు నడపనున్నట్టు తెలిపింది.

వందేభారత్ రైలు (06151 నెంబరు) డిసెంబరు 15, 17,22, 24 తేదీల్లో చెన్నై నుంచి, డిసెంబరు 16,18,23,25 కొట్టాయం నుంచి బయలుదేరుతుంది. డిసెంబర్ 15, 17, 22, 24 తేదీల్లో చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ రైల్వే స్టేషన్ నుంచి నుంచి తెల్లవారు జామున 4.15గంటలకు బయల్దేరి అదే రోజు సాయంత్రం 4.15 గంటలకు కొట్టాయం చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో ఇదే వందేభారత్ శబరి రైలు డిసెంబర్ 16, 18, 23, 25 తేదీల్లో కొట్టాయం నుంచి ఉదయం 4.40 గంటలకు బయల్దేరి అదేరోజు సాయంత్రం 5.15 గంటలకు చెన్నై చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు. కాట్పడి, సేలం, పాలక్కడ్, అలువా స్టేషన్లలో ఈ రైలుకు స్టాపులు ఉంటాయని తెలిపారు. మరోవైపు, తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు ప్రాంతాలను కలుపుతూ డిసెంబర్- జనవరి మాసాల్లో శబరిమలకు మొత్తంగా 51 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు రైల్వే శాఖ సోమవారం వెల్లడించింది. వీటితో కలిపి



మొత్తం శబరిమలకు 100 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కాకినాడ, సికింద్రాబాద్, కాచిగూడ, విజయవాడ స్టేషన్ల నుంచి బయలుదేరు తాయి. డిసెంబరు రెండో వారం నుంచి జనవరి 20 వరకూ శబరిమలకు విపరీతమైన రద్దీ ఉంటుంది. దీంతో శబరి యాత్రికుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడు పుతుంది. గతంతో పోల్చితే ఈ ఏడాది రద్దీ మరింత ఎక్కువగా ఉండటంతో పెద్ద సంఖ్యలో రైళ్లను ప్రకటించింది.

# సెక్రెటరీతో టెక్ సంస్థ సీఈఓ ఒప్పందం..

ఓ టెక్ సంస్థ సీఈఓ తన వద్ద సెక్రెటరీగా పనిచేసిన మహిళను బానిస మాదిరిగా ఉండాలని అందుకోసం ఏకంగా ఓ ఒప్పందం చేసుకున్నాడు. ఆ ఒప్పందం ప్రకారం ఆమె నడుచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించకూడదు. అంతేకాదు, అతడికి ఎప్పుడు అవసరమైతే అప్పుడు సుఖాన్ని అందించాలి. విస్తుగొలిపే ఈ ఒప్పందంతో మహిళను బానిసగా చేసుకున్న అతడి వికృత ప్రవర్తన గురించి ఆలస్యంగా బయటపడింది. బాధితురాలు ఫిర్యాదుతో ఆ సీఈఓ బాగోతం వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన ఓ టెక్ కంపెనీ సహ-వ్యవస్థాపకుడు తన మాజీ సెక్రెటరీని సెక్స్ బానిసగా చేసి.. చిత్రహింసలకు గురిచేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



శాన్-ఫ్రాన్సిస్కో సంస్థ ట్రేడ్‌షిఫ్ట్ సహ-వ్యవస్థాపకుడు క్రిస్టియన్ లాంగ్.. తన వద్ద పనిచేసిన మహిళా ఉద్యోగిని సెక్స్ బానిసగా చేసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజే 'బానిస ఒప్పందం'పై బలవంతంగా సంతకం చేయించారని బాధితురాలు వ్యాజ్యం దాఖలు చేసింది. జేన్ డో అనే ఆమె.. లాంగ్ తనపై సంవత్సరాలపాటు అత్యాచారానికి పాల్పడి.. అత్యంత క్రూరంగా వ్యవహరించాడని ఆరోపించింది. ఈ వ్యాజ్యంలో ఆ కంపెనీపై కూడా ఆరోపణలు చేసింది. భౌతికంగా హింసించడం, మూత్ర విసర్జన చేయడం, పలు వస్తువులను ప్రయివేట్ భాగాల్లోకి చొప్పించడం సహా అత్యంత క్రూరమైన చర్యలకు లాంగ్ పాల్పడినట్టు పేర్కొంది. అటు, లాంగ్ దుష్ప్రవర్తన కారణంగా ఈ ఏడాది ప్రారంభంలో ఎగ్జిక్యూటివ్‌ని సీఈఓగా తొలగించిన తర్వాత ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. అతడిపై తీవ్రమైన లైంగిక ఆరోపణల గురించి ఫిర్యాదులు రావడంతో యాజమాన్యం ఉద్వాసన పలికింది. బాధితురాలు ఈ బానిస ఒప్పందం గురించి హెచ్‌ఆర్‌కు ఫిర్యాదు చేయగా.. 2020లో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించారు. దావాతో సమర్పించిన ఒప్పంద పత్రం ప్రకారం.. 'తన యజమానికి సెక్స్ అవసరమైనప్పుడు అతని కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి.. కాలర్ ధరించనప్పుడు కూడా అతడితో సెక్స్‌కు నిరాకరించకూడదు.. ఆమె తన యజమానిని మొదటిసారిగా ప్రైవేట్‌గా చూసినప్పుడల్లా మోకాళ్లపై నిలబడి అతని కోసం ఏదైనా చేయగలదా అని అడగాలి.. ఒప్పందం ప్రకారం యజమాని విధించిన శిక్షను బానిస స్వీకరించాలి. అతడి పట్ల కోపం, నిరుత్సాహం లేదా విసుగు ప్రదర్శించకూడదు.. సరైన వస్త్రధారణతో పాటు బరువు కూడా 130-155 పౌండ్ల మధ్య ఉండాలి.. తన పురోగతిని వివరించే నివేదికను వారానికి ఒకసారి లాంగ్‌కి అందించాలి.. అన్ని విధాలుగా యజమానికి పూర్తిగా లొంగిపోవడానికి అంగీకరించాలి.. శిక్షకు గురికాకుండా యజమాని ఆదేశాన్ని పాటించడానికి ఎటువంటి పరిమితులు లేవు.. ఒప్పందంలోకి ప్రవేశించిన తర్వాత అందులోని మార్గదర్శకాలకు అనుగుణంగా శరీరంపై సర్వాధికారాలు యజమానికి చెందుతాయి..' అని షరతుల్లో పేర్కొన్నారు. బాధితురాలు మాట్లాడుతూ.. తాను ఉద్యోగాన్ని ప్రేమిస్తున్నందున ట్రేడ్‌షిఫ్ట్‌లో వచ్చిన అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఒప్పందంపై సంతకం చేసినట్టు చెప్పారు. ఈ ఆరోపణలను మాత్రం లాంగ్ ఖండించడం గమనార్హం. ఏకాభిప్రాయంతో తమ మధ్య లైంగిక సంబంధం కొనసాగిందని అన్నారు. అటు, టెక్ సంస్థ మాత్రం ఈ ఆరోపణలపై స్పందించడానికి నిరాకరించింది.

# 17 వాహనాలు ఢీ.. 16 మంది మృతి

హైవేపై చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం 16 మందిని బలి తీసుకుంది. జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ ట్రక్కు బీభత్సానికి అక్కడ హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా.. వారిలో కొందరు తీవ్ర విషమ పరిస్థితిలో ఉన్నట్లు వెనెజులాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో 16 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలు జనం గాయపడినట్లు తెలుస్తోంది. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఒక్క ట్రక్కు కారణంగా 17 వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొనడంతో భారీ ప్రమాదం జరిగింది. వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొట్టుకోవడంతో భారీగా మంటలు చెలరేగాయి.వెనెజులాలోని స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా ఉన్న ఓ హైవేపై బుధవారం ఈ ప్రమాదం సంభవించింది. మొదట ఓ ట్రక్కు అతివేగంగా వెళ్తూ ముందు ఉన్న బస్సును, కార్లను ఢీకొట్టింది. దీంతో ఆ హైవేపై ఒక్కసారిగా ఏం జరుగుతుందో వాహనాల్లో ఉన్న వారికి అర్థం కాలేదు. ఈ ప్రమాదంలో ఒక బస్సు, పలు కార్లు సహా మొత్తం 17 వాహనాలకు మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే.. వాహనాలన్నీ కాలి బూడిద అయ్యాయి. దీంతో ఆ వాహనాల్లో ఉన్న ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. బయటికి రాలేక లోపల మంటల్లో చిక్కుకుని చనిపోయారు.

అయితే ఇప్పటివరకు ఈ ప్రమాదంలో 16 మంది మృతి చెందారని స్థానిక అధికారులు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అందులో మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం ఇతర ఆస్పత్రులకు పంపించారు. ఇక చనిపోయిన మృతదేహాలను బయటికి తీసి మార్చురీలకు తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# గొప్పలు చెప్పుకున్న కెనడా ప్రధాని



ఖలీస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ.. వారి ఆగడాలను అరికట్టడంలో పూర్తిగా కెనడా విఫలమైంది. కెనడా వేదికగా వేర్పాటువాద మూకలు రెచ్చిపోతున్నాయి. దీనిపై చర్యలు తీసుకోవాలని భారత్ ఎన్నిసార్లు చెప్పినా ఆ దేశ ప్రధాని మాత్రం చెవికి ఎక్కించుకోవడం లేదు. సరికదా తిరిగి భారత్‌పైనే నిందలు వేస్తున్నారు. గత జూన్‌లో ఖలీస్థాన్ ఉగ్రవాది ఒకరు హత్యకు గురైతే.. ఇందులో భారత్ ఏజెంట్ల హస్తం ఉందని ఏకంగా కెనడా పార్లమెంట్ వేదికగా ప్రకటన చేశారు.

ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మరోసారి కెనడా ప్రధాని భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. తమ బహిరంగ ప్రకటనలతో భారత్ భవిష్యత్తు కార్యాచరణ విషయంలో వెనుకడుగు వేసిందని బీరాలు పోయారు. భారత్‌పై చేసిన ఆరోపణలను సమర్థించుకొనే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. హౌస్ ఆఫ్ కామన్స్‌లో తాను చేసిన ప్రకటన భారత్‌కు అతిపెద్ద అడ్డంకిగా మారి కెనడాను సురక్షిత ప్రదేశంగా మార్చేందుకు దోహదపడిందని చంకలు గుద్దుకున్నారు.

కెనడాకు చెందిన సీటీవీ న్యూస్‌కు సోమవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రూడో ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్య కేసులో భారత్‌కున్న సంబంధాలు మీడియాకు లీకయ్యే అవకాశం ఉండటంతో ముందుగా తానే సెప్టెంబర్ 18న బహిర్గతం చేశానని కెనడా ప్రధాని చెప్పుకొచ్చారు. ఈ పరిణామాలపై ప్రభుత్వానికి పూర్తి పట్టుందని కెనడా పౌరులకు తెలియజేయడానికి ఈ చర్య ఉపయోగపడిందని అన్నారు.

'కెనడాలో చాలా మంది అభద్రతాభావంతో ఉన్నారు.. ముఖ్యంగా నిజ్జర్ హత్య తర్వాత బ్రిటిష్ కొలంబియాలో సిక్కుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీని వెనుక భారత ప్రభుత్వ హస్తం ఉందని మాకు తెలుసు లేదా నమ్మడానికి మాకు విశ్వసనీయమైన కారణాలు ఉన్నాయి.. ఈ నేపథ్యంలో ప్రజల రక్షణకు అవసరమైన అన్ని దౌత్య, భద్రతా చర్యలు చేపట్టడంతోపాటు ఇలాంటి ఇంకో ఘటన చోటుచేసుకోకుండా మరోస్థాయి నిరోధకం ఉండాలని భావించాం.. ఈ క్రమంలో వారు (భారత్) ఇలాంటి మరో చర్య తీసుకోకుండా అడ్డుకోవాలనుకున్నాం' అని ట్రూడో వివరించారు. వాస్తవానికి ఇప్పటికే ట్రూడో ఆరోపణలను భారత్ తిరస్కరించిన విషయం తెలిసిందే. కాగా, ఈ ఏడాది జూన్ 18న ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ను బ్రిటిష్ కొలంబియాలోని గురుద్వారా వద్ద గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని ట్రూడో పార్లమెంట్ వేదికగా చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య యుద్ధం తారాస్థాయికి చేరింది. ట్రూడో ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్.. ఈ ఆరోపణలను నిరూపించే ఆధారాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది. తాజా ఇంటర్వ్యూలోనూ తన బహిరంగ ఆరోపణల తర్వాత భారత ప్రభుత్వం తమపై తప్పుడు సమాచారంతో దాడి చేసి అణగదొక్కాలని భావించిందని ఆరోపించారు. 'వారు మాపై దాడి చేయడానికి ఎంచుకున్నారు..

ఉత్తేజిత దినపత్రిక



# భోజనం చేశాక తాగితే షుగర్ కంట్రోల్

నేటి కాలంలో చాలా మంది షుగర్‌తో బాధపడుతున్నారు. ఈ సమస్యని తగ్గించుకోవాలంటే కొన్ని ఆయుర్వేద మార్గాలను ఫాలో అవ్వాల్సిందే. అలాంటి కొన్ని టిప్స్ గురించి తెలుసుకుందాం.
బాడీలో చక్కెర, ఇన్సులిన్ పెరిగిపోవడమే డయాబెటిస్ అనే సమస్య. మీరు సరైన డైట్, మెడిసిన్, హెల్దీ డైట్ ఫాలో అయితే, ఈ సమస్యని అదుపులో ఉంచుకోవచ్చు. షుగర్ ఉన్నవారు వారి డైట్‌పై దృష్టి సారించాలి. కొన్ని ఫుడ్స్ మాత్రమే తీసుకోవాలి.
డైటీషియన్ ప్రకారం.. షుగర్‌ని కంట్రోల్ చేసేందుకు డైటీషియన్ షీనమ్ మల్హోత్రా కొన్ని టిప్స్‌ని తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసుకున్నారు. ఈ ఇంటి చిట్కాలని ఫాలో అయితే షుగర్ కంట్రోల్ అవుతుందని ఆమె చెబుతున్నారు. మరి అవేంటో తెలుసుకోండి.
మెంతి నీరు.. షుగర్‌ని కంట్రోల్ చేయడంలో మెంతులు బాగా పనిచేస్తాయి. ఈ నీటిలో







కార్బోహైడ్రేట్స్, చక్కెర శోషణని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తాయి. షుగర్ కంట్రోల్ చేయడానికి ఏం చేయాలంటే ముందుగా రాత్రి పడుకునే ముందు ఓ టేబుల్ స్పూన్ మెంతులని గ్లాసు నీటిలో నానబెట్టి ఆ నీటిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో రాయాలి. దీని వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.
గోధుమ పిండి బదులు.. సాధారణంగా షుగర్ ఉన్నవారు సాధారణ పిండితో చేసిన వంటలు తినే బదులు రాగులు, జొన్నలు, కొర్రలు వంటి తృణధాన్యాలతో తయారు చేసిన పిండిని వాడాలి. దీని వల్ల ఫైబర్ అందుతుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది.
యాంటీ డయాబెటిక్ పౌడర్.. అదే విధంగా, ఓ బెస్ట్ పౌడర్ గురించి చెబుతున్నారు డైటీషియన్. అదేంటంటే.. సోంపు, వాము, జీలకర్రలని సమాన పరిమాణంలో తీసుకుని డ్రై రోస్ట్ చేసి పౌడర్‌లా చేయాలి. దీనిని ఏయిర్ టైట్ గాజు కంటెయినర్‌లో స్టోర్ చేసుకోవచ్చు. ఈ పౌడర్‌ని రోజూ భోజనం చేశాక ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ స్పూన్ పరిమాణంలో కలిపి తాగాలి. ఇలా చేయడం వల్ల చాలా వరకూ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. వీటిని ఫాలో అయ్యే ముందు.. షుగర్ కంట్రోల్ అయ్యే ముందు ఈ ఆయుర్వేద పదార్థాలను తీసుకునే ముందు మీరు ఓ సారి డాక్టర్‌ని కలవడం చాలా ముఖ్యం. మీరు ఏదైనా ఆహార పదార్థాలను డైట్‌లో చేర్చే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి.



# ఈ జ్యూస్ తాగితే.. నొప్పులు తగ్గుతాయ్..!

నోని పండు.. దీనిని వామిట్ ఫ్రూట్ అని కూడా అంటారు. తెలుగులో దీన్ని తొగరు పండు అని పిలుస్తారు. నోని పండు చూడటానికి బంగాళాదుంప ఆకారంలో, పసుపు, లేత ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దీని లోపల చిన్నచిన్న గింజలు ఉంటాయి. గతంలో ఈ పండు గురించి చాలామంది తెలియదు. దీని ఔషధ గుణాలు, పోషక విలువలు తెలుసుకున్న తర్వాత.. తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల దీన్ని పండిస్తున్నారు. నోని పండు ఔషధాల గని. ఈ పండులో విటమిన్ సి, బయోటిన్, ఫోలేట్, విటమిన్ ఇ, మొక్కల ఆధారిత ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన అర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి.



జీవక్రియ మెరుగుపడుతుంది.. నోని పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైటో న్యూట్రియెంట్ల స్టోర్ హౌస్, ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరంలోని వివిధ జీవరసాయన ప్రతిచర్యలకు ఆహారాన్ని శక్తిగా మార్చడం ద్వారా సరైన జీవక్రియను సంరక్షించడంలో సహాయపడతాయి. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంతోపాటు ఆరోగ్యకరమైన కణాలను ఆక్సీకరణం మరియు దెబ్బతినకుండా కాపాడతాయి. వ్యాయామానికి ముందు.. నోని జ్యూస్ తాగితే శరీరానికి పుష్కలంగా శక్తి అందుతుంది. శక్తి స్థాయిలను పెంచుతుంది, కండర కణాలు అరిగిపోకుండా కాపాడుతుంది.
ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



కీళ్ల నొప్పులు తగ్గిస్తుంది.. రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల్లో కీళ్ల నొప్పులను తగ్గించడానికి నోని జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఒకటి నుంచి రెండు గ్లాసుల నోని జ్యూస్ తాగితే.. బంధన కణజాలం వశ్యత మెరుగుపడుతుంది. దీనిలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. వాపును తగ్గించి నొప్పి నుంచి ఉపశమనం ఇస్తాయి.



గుండెకు మంచిది.. నోని పండ్లలో.. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి, రక్తపోటును కంట్రోల్‌లో ఉంచడానికి, లక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి, శరీరంలోని రక్త నాళాలు, రక్త ప్రసరణను ఆరోగ్యంగా ఉంచడానికి పొటాషియం సహాయపడుతుంది. నోని జ్యూస్‌లోని యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ చెడు కొలెస్ట్రాల్, సి-రియాక్టివ్ ప్రోటీన్ స్థాయిలను తగ్గిస్తాయి. ఇవి రక్తంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. అథెరోస్క్లెరోసిస్, హృదయ సంబంధ వ్యాధులు, ఇతర గుండె సమస్యల ముప్పును తగ్గిస్తాయి.
ఇమ్యూనిటీ పెంచుతుంది.. నోని పండులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. విటమిన్ తరచుగా వచ్చే జ్వరం, దగ్గు, జలుబు అలాగే సీజనల్ ఇన్‌ఫెక్షన్లు, మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్, డిమెన్షియా, ఊపిరితిత్తుల శ్వాసకోశ వైకల్యాలు వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. . నోనిలో కెరోటినాయిడ్ యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరరీరం నుంచి ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
ఆరోగ్యకరమైన చర్మం, జుట్టు అందిస్తుంది.. నోని పండులో విటమిన్ సి, బయోటిన్, జింక్, కాపర్, సెలీనియం, ఫైటోన్యూట్రియెంట్స్ వంటి పోషకాలు.. చర్మ ఆకృతిని రియాక్టివేట్ చేస్తాయి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. నోని జ్యూస్‌లో యాంటీఆక్సిడెట్స్, యాంటీమైక్రోబియల్ గుణాలు శరీరాన్ని డిటాక్స్ చేస్తాయి. వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తాయి. ఇవి కొల్లాజెన్ సంశ్లేషణను పెంచుతాయి. మొటిమలు, మచ్చలను నయం చేస్తాయి. చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి.





# ఉదయం పూట ఈ గ్రీన్ స్మూతీ తాగితే..



మనం ఆరోగ్యంగా ఉండటానికి.. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ప్రశాంతమైన నిద్ర చాలా కీలకం. ముఖ్యంగా.. మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి పోషకాహారం ఎంతో అవసరం. ఈ క్రమంలో- ప్రత్యేకించి ఉదయాన్నే మనం తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఉదయం పూట మన డైట్‌లో పోషకాహారంపై శ్రద్ధ వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు ఉదయం పూట ఈ హెల్తీ స్మూతీ తాగితే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఈ హెల్తీ స్మూతీ ఎలా తయారు చేసుకోవాలి, ఆరోగ్య ప్రయోజనాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.
కావలసిన పదార్థాలు..
లెట్యూస్ ముక్కలు - అరకప్పు, పాలకూర - అరకప్పు, వాము ఆకులు - అరకప్పు, అవిసె గింజలు - 2 టీస్పూన్లు, సబ్జా గింజలు - 2 టీస్పూన్లు, అరటిపండు ముక్కలు - అరకప్పు, కొబ్బరి నీళ్లు - కప్పు, ఇలా తయారు చేసుకోండి..
ముందుగా గింజలన్నింటినీ కొబ్బరి నీళ్లలో 10 నిమిషాల పాటు నానబెట్టాలి. ఈ లోపు ఆకుకూరలన్నీ శుభ్రం చేసి పెట్టుకోవాలి. ఆ తర్వాత పైన పేర్కొన్న పదార్థాలన్నీ మిక్సీ జార్‌లో వేసి బ్లెండ్ చేయండి. అంతే టేస్టీ.. హెల్తీ.. స్మూతీ రెడీ అవుతుంది.
లెట్యూస్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలోని విటమిన్లు శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. దీనిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, కె గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి. లెట్యూస్‌లోని జీక్సంతిన్, లుటిన్ కళ్ల ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. లెట్యూస్‌లోని విటమిన్ కొల్లాజెన్ ఉత్పత్తిలో తోడ్పతాయి (ఎముక నిర్మాణంలో మొదటి దశ). విటమిన్ %ఖ% మృదులాస్థి, బంధన కణజాలాలను నిర్మించడంలో సహాయపడుతుంది.
లెట్యూస్‌లోని పదార్థాలు.. మెదడులోని న్యూరానల్ సెల్ మరణాన్ని నియంత్రిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. పాలకూర కంటి ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇందుకు ఈ ఆకుకూరలోని 'ఎ', 'సి', 'కె'.. విటమిన్లే కారణం. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభించే వాము ఆకులు జీర్ణశక్తిని పెంచడానికి, వాపును తగ్గించడానికి దోహదం.
అవిసె గింజల్లోని ఒమెగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ బ్రెస్ట్‌క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. సబ్జా గింజల్లో అధికంగా ఉండే ప్రొటీన్, ఫైబర్ పదార్థం బరువు తగ్గడంలో సహకరిస్తాయి. శరీరం కోల్పోయిన తేమను తిరిగి అందించడంలో కొబ్బరి నీళ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అలాగే రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి, మూత్రపిండాల్లో రాళ్లు రాకుండా కొబ్బరి నీళ్లు తోడ్పడతాయి.







# ఈ జ్యూస్ తాగితే జుట్టు పొడుగ్గా పెరుగుతుందట..

నేటి కాలంలో జుట్టు సమస్యలు చాలా కామన్ అయిపోయాయి. జుట్టు రాలడం, చిట్లడం ఇలాంటి సమస్యలని దూరం చేసి జుట్టు పొడుగ్గా పెరగాలంటే టిప్స్ పాటించడంతో పాటు హెల్దీ డైట్ కూడా చాలా ముఖ్యం. ఇది ఆరోగ్యాన్ని పెంచడంతో పాటు జుట్టు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. అలాంటి హెల్దీ డైట్‌లో ఓ డ్రింక్ గురించి తెలుసుకోండి. అదే ఎబిసిజి జ్యూస్. ఆ జ్యూస్ ఏంటి. దీని గురించి పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.
ఏబీసీజీ జ్యూస్.. ఏబీసీజీ జ్యూస్‌లో జుట్టు పెరుగుదలని పెంచే గుణాలు ఉన్నాయి. అసలు ఏబీసీజీ జ్యూస్ అంటే.. ఏ అంటే ఆపిల్, బీ అంటే బీట్‌రూట్, సీ అంటే క్యారెట్, జీ అంటే జింజర్.. ఈ నాలుగింటిని కలిపి జ్యూస్‌లా తయారు చేస్తారు. ఈ జ్యూస్‌లో జుట్టుని పెంచే విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి.
ఎలా చేయాలంటే..
ముందుగా ఓ యాపిల్, ఓ బీట్‌రూట్, ఓ క్యారెట్, చిన్న అల్లం ముక్క వీటన్నింటిని బాగా కడిగి పీల్ చేయాలి. తర్వాత చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఈ ముక్కల్ని మిక్సీ జార్‌లో వేసి పేస్టులా రుబ్బాలి. మరీ చిక్కగా ఉంటే నీరు పోసి మిక్సీ పట్టాలి. తర్వాత స్ట్రైనర్ చేయాలి.
నిమ్మరసం.. వడపోసిన జ్యూస్‌లో మీకు ఇష్టం అనుకుంటే నిమ్మరసం కలపాలి. ఇందులో విటమిన్ సి ఎక్కువగా ఉంటే ఇది శిరోజాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కాబట్టి, కలిపి హ్యాపీగా తాగొచ్చు.
ఉసిరి పొడి.. ఈ జ్యూస్‌ని మరింత హెల్దీగా చేయాలంటే ఇందులో కొద్దిగా ఉసిరి పొడిని కలపాలి. ఉసిరిలోని గుణాలు జుట్టు పెరుగుదలని ప్రోత్సహిస్తాయి.
తాగే ముందు.. ఈ జ్యూస్ హెల్దీ అయినప్పటికీ వీటి ప్రయోజనాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతుంటాయి. కాబట్టి, తాగే ముందు ఎక్స్‌పర్ట్స్ సలహా తీసుకోవడం మంచిది.









# బరువు తగ్గడంతో పాటు మజిల్స్ పెరుగుతాయి..



మగవారు ఎక్కువగా తమ కండరాలని పెంచుకోవాలనుకుంటారు. వారు కచ్చితంగా తినాల్సిన ఫుడ్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకోండి. ఈ ఫుడ్స్ తింటే బరువు తగ్గడంతో పాటు మజిల్స్ పెరుగుతాయి..
మజిల్స్ పెరగాలంటే కేవలం నాన్ వెజ్ మాత్రమే తినాలనే అపోహ చాలా మందికి ఉంటుంది. అలా కాకుండా వెజ్‌లో కూడా కొన్ని ఫుడ్స్ మజిల్స్‌ని పెంచుతాయి. మజిల్స్‌ని పెంచడంలో వర్కౌట్ ఎంత ముఖ్యమో, ఫుడ్ కూడా కీ రోల్ పోషిస్తుంది. అయితే, వెజిటేరియన్స్ ఏ ఫుడ్స్ తింటే మజిల్స్ పెరుగుతాయో తెలుసుకోండి.
నట్స్.. నట్స్‌లో కూడా ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, బాదం, వాల్‌నట్స్ శరీరానికి అవసరమైన ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, వర్కౌట్‌కి ముందు రోజూ కొన్ని నట్స్ తింటే కండరాల బలం, పెరుగుదలని మెరుగ్గా చేస్తుంది.



పెరుగు.. డైటలో ఉన్నవారికి పెరుగు కూడా మంచి ఫుడ్. ఇందులో ప్రోటీన్ కూడా ఉంటుంది. రోజూ ఉదయాన్నే పెరుగు తింటే ప్రో బయోటిక్ లక్షణాలు ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. కండరాల పెరుగుదలని పెంచుతాయి. దీంతో కండర ద్రవ్యరాశిని పెంచుతుంది. క్వినోవా.. క్వినోవా తింటే బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. ఈ ఫుడ్ బాడీ బిల్డర్స్‌కి చాలా మంచిది. క్వినోవాలో ప్రోటీన్, ఐరన్, మెగ్నీషియం, విటమిన్ బి 6లు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి, అన్నం బదులు హ్యాపీగా తినొచ్చు. స్నాక్స్‌లా కూడా తినొచ్చు. పనీర్.. పాల ఉత్పత్తుల్లో ఒకటైన పనీర్‌లో ఎక్కువగా ప్రోటీన్స్ ఉంటాయి. ఇందులో చికెన్‌తో సమానమైన ప్రోటీన్ ఉంటుంది. కాబట్టి, కండరాలని పెంచుకోవాలనుకునేవారు వీటిని తింటే కొవ్వుని తగ్గించుకోవచ్చు. కాబట్టి, పనీర్ రెగ్యులర్‌గా తీసుకోవచ్చు. పప్పులు.. పప్పులు, కాయధాన్యాలు, చిక్కుళ్ళు కూడా ప్రోటీన్ సోర్సెస్. కండరాలని పెరుగుదలని పెంచి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. కార్బోహైడ్రేట్స్ కూడా ఎక్కువగా ఉంటాయి. ఉంటాయి. కాబట్టి, పప్పులు, చిక్కుళ్ళు తినడం మంచిది.
శనగలు.. కండరాల పెరుగుదలని పెంచడంలో శనగలు కీ రోల్ పోషిస్తాయి. ఇందులో ఎక్కువగా కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్ కంటెంట్ కండరాలు పెరుగుదలని ప్రోత్సహిస్తాయి. అవసరమైన కేలరీలు, కొవ్వుని బర్న్ చేస్తాయి. వీటిని తిన్న తర్వాత సంతృప్తికరమైన అనుభూతిని అందిస్తుంది. ఎక్కువసేపు ఆకలికాకుండా చేసి కేలరీలని తీసుకోకుండా చేస్తుంది. దీంతో బరువుని తగ్గిస్తుంది.



## నేనిప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు

రూమర్స్‌కు చెక్ పెట్టిన మీనాక్షి చౌదరి 'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను. నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.






## ది రాజాసాబ్ సినిమా రన్‌టైమ్ 3గంటలైనే

సినిమా టిక్కెట్ల ధరల పెంపునకు దరఖాస్తు మూడు గంటల రన్‌టైమ్. ప్రస్తుతం పాన్ ఇండియా కథలన్నీ కాస్త అటూ ఇటూగా ఇదే నిడివితో వస్తున్నాయి. ఈ విషయంలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ ఓ అడుగు ముందున్నారు. 'బాహుబలి' తర్వాత ఆయన చేసిన సినిమాలన్నీ ఇలాగే అలరించాయి. ఇప్పుడు మారుతి దర్శకత్వంలో ఆయన నటించిన హారర్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది రాజాసాబ్' కూడా అదే బాటలో పయనిస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9నఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ మూవీ రన్‌టైమ్ బయటకు వచ్చింది. 3 గంటలా 9 నిమిషాలతో ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలో 'ది రాజాసాబ్' అలరించనుంది. సినిమాలో తల నరికే సన్నివేశానికి మాత్రం సెన్సార్ కట్ చెప్పింది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు దరఖాస్తు చేసుకుంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800, మల్టీప్లెక్స్‌లలో రూ.1000 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9న నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. త్వరలోనే దీనిపై సినిమాటోగ్రఫీశాఖ అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రకటన రాగానే బుకింగ్స్ ఓపెన్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ సరసన ముగ్గురు కథానాయికలు మాళవిక మోహనన్, రిద్ధికుమార్, నిధి అగర్వాల్ నటిస్తుండగా, సంజయ్‌దత్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందించిన పాటలు ఇప్పటికే యువతను ఆకట్టుకుంటున్నాయి.


## టాక్సిస్‌లో రుక్మిణీ వసంత్




యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో రుక్మిణి వసంత్ ఉన్నట్లు టీమ్ ప్రకటించింది. ఇందులో ఆమె మెలిసా అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మోడ్రన్ డ్రెస్‌లో పబ్‌లో నడుస్తూ రుక్మిణి కనిపిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్‌ల లుక్‌ను విడుదల చేశారు. ఇప్పుడు రుక్మిణి కూడా అందులో ఉన్నట్లు అధికారికమైంది. దీంతో ఇందులో నలుగురు హీరోయిన్స్ అయ్యారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్‌గా, నయనతార గంగ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది.


## ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే.నాచే సాంగ్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా




మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్లలో భారీ స్థాయిలో షూట్ చేయడంతో పాట విజువల్స్ గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. కొత్త తరహా కాస్ట్యూమ్స్, స్టైలింగ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఈ పాటను హిందీ, తమిళ్ భాషల్లో విడుదల చేయగా, తెలుగు వెర్షన్‌ను ప్రత్యేకంగా రిలీజ్ చేయడం లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు ప్రేక్షకులు కూడా థియేటర్లలో హిందీ వెర్షన్‌లోనే ఈ పాటను చూడనున్నారు. ఈ నిర్ణయం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. సంక్రాంతి రేసులో ప్రభాస్ ఈసారి ఎలాంటి మ్యాజిక్ చూపిస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది




నటి దీపికా పదుకొనె వెల్లడి తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.

## తెలుగు తెరపై సంక్రాంతి సందడి

ఏకంగా ఐదు తెలుగు, రెండు డబ్బింగ్ సినిమాల విడుదల

7న మూవీ ట్రైలర్ల విడుదలకు సన్నాహాలు

సంక్రాంతి సీజన్ వచ్చిందంటే టాలీవుడ్‌లో పోటీ మామూలుగా ఉండదు. ఈసారి ఆ పోటీ మరింత హాట్‌గా మారింది. మార్కెట్ ఉన్న స్టార్ హీరోలతో పాటు పరభాషా హీరోలు కూడా రంగంలోకి దిగుతుండటంతో థియేటర్లు సందడితో నిండబోతున్నాయి. జనవరి 9 నుంచి 14 మధ్య ఐదు భారీ సినిమాలు విడుదలకు సిద్ధమవుతుండగా, వాటి ప్రమోషన్లు కూడా అదే స్థాయిలో జోరుగా సాగుతున్నాయి. విజయ్, శివకార్తికేయన్ వంటి స్టార్ హీరోల సినిమాలు పక్క భాషల్లో విడుదలవుతుండగా, తెలుగులో 'ది రాజా సాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి' వంటి చిత్రాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించేందుకు ట్రైలర్లు, సాంగ్స్, గ్రాండ్ ఈవెంట్స్‌తో మేకర్స్ గట్టి ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 7వ తేదీ టాలీవుడ్ క్యాలెండర్‌లో ప్రత్యేక రోజుగా మారింది. ఒకే రోజున నాలుగు పెద్ద ఈవెంట్లు జరగనున్నాయి. ఇది ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రమోషన్లలో భాగంగా రెండు ట్రైలర్ లాంచ్ ఈవెంట్స్, ఒక భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్, మరో ప్రమోషనల్ ఈవెంట్ ఒకే రోజున ఎ÷-లాన్ చేయడం ఆసక్తికరంగా మారింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి జనవరి 7న హైదరాబాద్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. దీనికి 'మెగా విక్టరీ ప్రీ రిలీజ్ ఈవెంట్' అనే టైటిల్ పెట్టారు. వేదిక వివరాలు ఇంకా వెల్లడించకపోయినా, ఈ కార్యక్రమంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే రోజు సాయంత్రం 4.05 గంటలకు రవితేజ హీరోగా నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. అలాగే జనవరి 7 సాయంత్రం 6.04 గంటలకు నవీన్ పోలిశెట్టి నటించిన 'అనగనగా ఒక రాజు' ట్రైలర్ విడుదల కార్యక్రమం ప్లాన్ చేశారు. అంతేకాదు, ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా నుంచి కూడా అదే రోజు మరో ప్రమోషనల్ ఈవెంట్ ఉండొచ్చన్న ప్రచారం వినిపిస్తోంది. ఇలా ఒకే రోజున, అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో రెండు ట్రైలర్ లాంచ్‌లు జరగడం, దానికి తోడు మెగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉండటం ఇండస్ట్రీలో చర్చకు దారి తీస్తోంది. సంక్రాంతి బాక్సాఫీస్ పోటీలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో, ఏ సినిమా జనాలను ఎక్కువగా ఆకట్టుకుంటుందో చూడాలి. జనవరి 7 తర్వాత టాలీవుడ్ హీట్ మరింత పెరగడం ఖాయమనే మాట వినిపిస్తోంది.






### చిరు సినిమా టిక్కెట్ వేలం....రూ.1.11లక్షలకు సొంతం

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా అమలాపురంలో ఈ సినిమా టికెట్‌ను ఒక అభిమాని వేలంపాటలో రూ.1.11లక్షలకు సొంతం చేసుకున్నారు. పట్టణంలోని వెంకటరమణ థియేటర్‌లో ఈ వేలంపాట జరగ్గా.. మెగా అభిమాని వెంకట సుబ్బారావు ఈ టికెట్‌ను దక్కించుకున్నారు.చిరంజీవి సరసన నయనతార కనిపించనున్న ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జనవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.